THE ANDHRA PATRIKA - MADRAS.

బర్లిన్ పై విమానయానం:
పశ్చిమ రాజ్యాలకు గ్రోమికో హెచ్చరిక
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

6 పేజీలు వెల 1 అణా. హాలీ 0-1-2.

సంపూర్ణ తెలుగు దేశపు చిత్రపటము

Regd. No. M. 1118 సంపుటం 39. సంచిక 352 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారము 28-3-1953

నెహ్రూ ప్రకటనపై ఏప్రిల్ 1.వ తేదీన ఆంధ్ర కాంగ్రెస్ కార్యవర్గ చర్చ

సమావేశం విజయవాడలో జరుగుతుందని సంజీవరెడ్డిగారి ప్రకటన

రాష్ట్రనిర్మాణాన్ని అక్టోబరువరకూ ఆలస్యం చేయనవసరం లేదని నిర్ణయించే సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 26: ఆంధ్రప్రదేశ కాంగ్రెసు కార్యవర్గం విజయవాడలో ఏప్రిల్ 1.వ తేదీన సమావేశమవుతుందని, అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు తెల్పుతున్నారు. ఈ సమావేశంలో ప్రధాని ఆంధ్రరాష్ట్రాన్నిగురించి చేసిన ప్రకటనను చర్చిస్తారు.

హైకోర్టు మద్రాసులో ఉంచరాదని, అక్టోబరు 1 దాకా రాష్ట్రనిర్మాణాన్ని ఆలస్యం చేయ్యనక్కర లేదని సమావేశం నిర్ణయించవచ్చునని తెలుస్తోంది.

అక్టోబర్ 1 నుంచి ఆర్థిక సంవత్సరపు ద్వితీయార్థం ప్రారంభమవుతుంది. కాబట్టి, అప్పటినుంచి నూత్న ప్రభుత్వాన్ని ప్రారంభించవచ్చునని ప్రభుత్వం భావిస్తూ ఉండవచ్చు. కాని జూలై 1 నుంచి, ఆర్థిక సంవత్సరపు ద్వితీయపాదం ప్రారంభమవుతుంది. అది కూడా లెక్కలు తేల్చుకోడానికి అనువైన తేదీయేనని ఇక్కడి ఆంధ్ర సభ్యుల భావం.

ప్రధానకార్యదర్శి ప్రకటన

విజయవాడ, మార్చి 27: అక్టోబరు ఒకటవ తేదీ నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగలదని భారతప్రభుత్వం చేసిన నిర్ణయంగురించి చర్చించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం వచ్చే నెల ఒకటవ తేదీన సమావేశం కాగలదని ప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రకటించారు.

హైదరాబాదులో క్షామనివారణ కృషి

మరాఠ్వాడాకు నిజాం 10 లక్షల విరాళం

హైదరాబాదు, మార్చి 26: ...

చైనా రష్యా ఒప్పందం

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి మాస్కో సహాయం

మాస్కో, మార్చి 26: చైనాలో విద్యుచ్ఛక్తి యంత్రాగారాలను అభివృద్ధి చేయడానికి రష్యా సహాయపడ నిశ్చయించింది.

కొండజాతి ప్రాంతంలో రాష్ట్రపతి పర్యటన సమాప్తి

రక్షణా వ్యవస్థ నిర్మాణం: భారత ప్రభుత్వ లక్ష్యం

సాంకేతిక శాస్త్రి ప్రాధాన్యాన్ని గురించి ప్రజాసభలో నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 26: సామర్థ్యంలోనూ, సంఖ్యా విషయకంగానూ ఇతర దేశాలతో సరితూగగల రక్షణ సిబ్బందిని ఏర్పరచుకోవటమే మన ఐక్ష్యమని ప్రధాన మంత్రి నెహ్రూ నేడు ప్రజాసభలో అన్నారు.

కరాచీలోని రష్యన్ రాయబార కార్యాలయోద్యోగుల సంచార స్వేచ్ఛను పరిమితం చేసే సూచన

—జఫ్రుల్లాఖాన్ ప్రకటన

కరాచీ, మార్చి 26: పాకిస్తాన్ పార్లమెంటులో ఈవేళ విదేశాంగశాఖ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ, మంత్రి గుర్మానీ, దేశంలో శాంతి భద్రతల రక్షణకుగాను కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రత్యేకమైన అధికారాలను వహించడానికి ఆలోచిస్తున్నట్లు సూచించారు.

బర్మాలోని చైనా గెరిల్లా దళాలలో శ్వేతముఖులు

మూడుశవాలు బయటపడినందున నిదర్శనం

రంగూన్, మార్చి 26: ...

సూయజ్‌లోని బ్రిటిష్ సేనకు ఉద్వాసన

బ్రిటిష్‌మంత్రితో నజీబ్ చర్చల ఏర్పాటు

మాజీ కార్యదర్శి వెంకట్రామన్‌పై 'లంచగొండి'తనం ఆరోపణ

ప్రత్యేక న్యాయమూర్తి విచారణ ప్రారంభం

(3 వ పేజీ చూడుడు)

డల్లెస్‌తో ఫ్రెంచి ప్రధాని సమాలోచనలు

ఇండో చైనా పరిస్థితిపై చర్చ

ఈ మధ్య పట్టుబడిన ముగ్గురు అమెరికన్లు

మకావో, మార్చి 26: గూఢచారులని చైనా కమ్యూనిస్టులు ఈ మధ్య తాము పట్టుకున్న అమెరికన్లను ముగ్గురు లెక్కలు విరిచికట్టి, వీధిబజార్లలో ప్రజలకు ప్రదర్శిస్తున్నట్లు ఇక్కడికు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అమెరికా విద్రోహచర్యలు జరుపుతున్నదని జెక్ ప్రతినిధి ఆరోపణ

రాజకీయసంఘంలో తీర్మాన తిరస్కృతి

బొంబాయి నూనె శుద్ధి కర్మాగారం

ప్రజాసభలో శ్రీ కె. సి. రెడ్డి ప్రకటన

'ప్రజాదరణ, పలుకుబడిగలవారినే ఎన్నికలలో అభ్యర్థులుగా నియమించాలి:' కాంగ్రెస్ ఆదేశం

విజయవాడ, మార్చి 25: శాసనసభలను, స్థానికసంస్థలకు ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల ఓటమికి ఆయా అభ్యర్థుల నిర్ణయం సరిగా లేకపోవటం గూడ ఒక కారణమనీ, ముఖ్యంగా అభ్యర్థుల నిర్ణయం జరిగిన సందర్భాలలో కాంగ్రెసులోని మరొకవర్గంవారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేయడం జరిగిందని అఖిలభారత కాంగ్రెసువారు భావిస్తున్నట్లు ప్రధానకార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా అన్ని ప్రదేశకాంగ్రెసు సంఘాలకు ఒక సర్క్యులరు పంపిస్తూ వివరించారు.

హైదరాబాద్ అసెంబ్లీ సమీపంలో సభలు, ఊరేగింపుల నిషేధం

—పోలీస్ కమిషనర్ ఉత్తర్వు

కెనడాలో శ్రీమతి విజయలక్ష్మి పర్యటన

శంకరరెడ్డిగారు

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ త్రయోదశి 1953 సం॥ మార్చి 28 శనివారం
తి॥ త్రయోదశి ప 1-48 పుబ్బ రా 2-57 వర్జ్యం ప 8-55 ల10-43 వ.
శు॥ చతుర్దశి మార్చి 29 ఆదివారం
తి॥ చతుర్దశి సా 4-14 ఉత్తర తె 5-44 వర్జ్యం ప 10-59 ల 12-46 వ.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మపథముల కెల్లన్ (మహాభారతము)

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ త్రయోదశి
శనివారం

వాంచూ నివేదిక - 1

న్యాయమూర్తి శ్రీ కైలాసనాథ వాంచూ జనవరి 7 వ తేదీన విచారణ ప్రారంభించి ఫిబ్రవరి 7 వ తేదీన తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భంలో, ముఖ్యంగా మద్రాసును కొత్త రాష్ట్రంలో చేర్చకపోవడంవల్ల, కేంద్ర ప్రభుత్వం పరిష్కరింపవలసిన సమస్యలను, వివరించడంవరకే న్యాయమూర్తి వాంచూ పని. ఆ సమస్యలను విచారించే అధికారి ఎవ్వరూ ఆ సమస్యలను పేర్కొనడంతో తృప్తిపొందరు. ఆ సమస్యల పరిష్కారానికి ఏది ఉత్తమ మార్గమని తాను అభిప్రాయపడుతున్నాడో ఆ మార్గాలను సూచించడం సహజం. న్యాయమూర్తి శ్రీ వాంచూ మద్రాసు రాష్ట్ర విభజన, నూతనరాష్ట్ర స్థాపనకు సంబంధించిన ముఖ్య సమస్యలను పేర్కొని, ఆ సమస్యల పరిష్కారానికి వాటిని కలుపుకున్న వివిధ రాయబార పత్రములు సూచించిన పద్ధతిని పరిశీలించి చివరికి తన పరిష్కారమార్గాన్ని వివరించారు.

కేంద్ర ప్రభుత్వం న్యాయమూర్తి శ్రీ వాంచూ నివేదికను పరిశీలించినట్లు కన్పించదు. పరిశీలించితే ఆయన అభిప్రాయాలను పరిగణించినట్లు కన్పించదు. శ్రీ వాంచూ చేసిన ప్రతి సూచనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. ఈ విధమైన నిర్ణయానికి రావడానికి శ్రీ వాంచూచేత ఇంత విచారణ ఎందుకు కేంద్ర ప్రభుత్వం జరిపించిందో తెలియదు.

న్యాయమూర్తి వాంచూ విచారించవలసిన విషయాలన్నింటిలో అత్యంత ముఖ్యమైనది నూత్న రాష్ట్రంలో మద్రాసును చేర్చక పోవడంవల్ల ఏర్పడే పరిస్థితి. శ్రీ వాంచూ తమ 40 పేజీల నివేదికలో ఈ విషయాన్ని సవిస్తరంగా [... illegible]ంచారు. మద్రాసును ఆంధ్రరాష్ట్రంలో చేర్చక పోవడంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యల్లో రాష్ట్ర రాజధాని ఏర్పాటు ఒకటి. తాత్కాలికంగా అంటే మూడు సంవత్సరాలకు తక్కువ కాకుండా, ఐదు సంవత్సరాలకు మించకుండా ఆంధ్ర రాజధానిని మద్రాసులో వుంచడం వల్లనే ఈ వ్యవహారం పరిష్కారం కాగలదని వారు ప్రధానంగా సిఫారసు చేశారు. అసలు విచారణకు అంతటికీ ప్రధానమైన అంశంపై శ్రీ వాంచూ అభిప్రాయాన్ని త్రోసి పారవేయడం [illegible] పద్ధతిగా కన్పించక తప్పదు.

ఇలాగే శ్రీ వాంచూ చేసిన రాజకీయ సంబంధమైన ప్రతిపాదనలను అన్నింటినీ కేంద్ర ప్రభుత్వం త్రోసిరాజన్నది. శ్రీ వాంచూ నివేదికను మూడు భాగాలుగా విభాగించవచ్చు. మొదటి భాగం రాష్ట్ర సరిహద్దులు, రాజధాని, (తాత్కాలికము, శాశ్వతము) హైకోర్టు మొదలైన రాజకీయ వ్యవహారములకు సంబంధించి వున్నది. శ్రీ వాంచూ విచారణను ప్రారంభించే రోజునే ఆంధ్ర రాష్ట్రం 12 జిల్లాలతో ఏర్పడుతుందని, సరిహద్దుల నిర్ణయానికి కొంతకాలం గడిచిన తరువాత కమిషన్ను వేయవచ్చునని సూచించారు. ఆ ప్రకారమే వారు నిర్వివాదమైన 11 తెలుగు జిల్లాలు, బళ్లారిజిల్లానూ చేర్చి ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని సూచించారు. బళ్లారిజిల్లాను పూర్తిగా ఆంధ్ర రాష్ట్రంలో కలపాలని వారు సిఫార్సుచేసే సందర్భంలో ఈ జిల్లా విషయమై ఆంధ్రులకు-కర్నాటకులకువున్న తగాదాను గుర్తించకపోలేదు. కేల్కార్ అవార్డును ప్రస్తావించి బళ్లారి జిల్లాలోని ఆలూరు, రాయదుర్గం, ఆదోని తాలూకాలు 1951 జనాభా లెక్కల ప్రకారం కూడా తెలుగు తాలూకాలేనని, ఈ తాలూకాల విషయంలో కర్నాటకుల వాదాన్ని అంగీకరించడానికి వీలు లేదని శ్రీ వాంచూ స్పష్టం చేశారు. ఇక మిగిలిన తాలూకాల విషయమై ప్రస్తావిస్తూ తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణం అనుకున్న ప్రకారం, సాఫీగా జరగాలంటే మొత్తంజిల్లాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చడమే యుక్తమని శ్రీ వాంచూ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సూచననుకూడా తిరస్కరించింది. అంతేగాక బళ్లారి తాలూకాను మాత్రం వదిలి మిగతా ఆరు తాలూకాలను మైసూరు సంస్థానంలో చేర్చి శ్రీ వాంచూ ఏది వాంఛనీయం కాదని చెప్పారో ఆ పనినే కేంద్ర ప్రభుత్వం చేసింది. ఇందుకు ఎంతో సంతోషించవలసిన కర్నాటకులు బళ్లారి జిల్లాను పూర్తిగా మైసూరులో చేర్చియుండవలసిందని ఆందోళన చేస్తున్నారు. బళ్లారి తాలూకాను పూర్తిగా పొందాలనే పట్టుదలతో వీరి ఆందోళన సాగిస్తుంటే, అట్టి ఆందోళనకు ఇది సమయం కాదని, ఆందోళనవల్ల యథార్థం మరుగున పడదని వారికి స్పష్టం చేస్తున్నాం.

రాజధాని హైకోర్టుల విషయంలో న్యాయమూర్తి వాంచూ అనేక సూచనలను చేశారు. అన్నింటినీ కేంద్ర ప్రభుత్వం తిరస్కరించి మదరాసు హైకోర్టుకు, ఆంధ్రులు తమ హైకోర్టు ఎక్కడ ఉండాలో నిర్ణయించుకునేవరకూ, ఆంధ్ర రాష్ట్రంపై అధికారం వుండాలని నిర్ణయించింది. ఇట్టి ఏర్పాటుకు ముఖ్యంగా మదరాసు ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని కానప్పుడు ఆంధ్రులు సమ్మతించరని న్యాయమూర్తి వాంచూ తమ నివేదికలో స్పష్టం చేశారు. అయితే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదలచుకుంటే కొత్త హైకోర్టు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని వారు అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క సమస్యా పరిష్కారానికీ అనేక మార్గాలను సూచించి [... illegible] హైకోర్టు విషయంలోనూ శ్రీ వాంచూ తమ అభిమానాన్ని వెల్లడించారు. తిరుపతిలో హైకోర్టు స్థాపనకు అవకాశం వుందని, తిరుపతిలో హైకోర్టు ఏర్పరచుకొని, గుంటూరు, కృష్ణానది దక్షిణ తీరం మధ్య రాజధానిని ఏర్పరచుకోవడం మంచిదని, ఈ ఏర్పాటువల్ల శ్రీబాగు ఒడంబడికను పాటించినట్లవుతుందని చెప్పారు. అయితే రాజధాని, హైకోర్టు రెండూ ఒకేచోట వుంచడం మంచిదని కూడా వారు అభిప్రాయపడ్డారు.

శ్రీబాగుఒడంబడిక, రాయలసీమలకు శ్రీ వాంచూ ప్రత్యేక ప్రాధాన్యమిచ్చారు. అనంతపురంలో ఒక విశ్వవిద్యాలయాన్ని (అఫిలియేటింగు యూనివర్సిటీ) స్థాపించాలని, ఆంధ్ర శాసనసభల్లో రాయలసీమ జిల్లాలకు ఇప్పటికంటే ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వడానికిగల అవకాశాలను పరిశీలించాలని శ్రీ వాంచూ సూచించారు. వీటన్నింటిని కేంద్ర ప్రభుత్వంకంటే, ఏర్పడబోయే ఆంధ్ర ప్రభుత్వమే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గమనించవలసివుంటుంది.

రాజకీయ విషయకమైన ఈ భాగాన్ని కేంద్ర ప్రభుత్వం దాదాపు బుట్టదాఖలు చేసివేసినప్పటికీ, మద్రాసులో తాత్కాలిక రాజధాని ఏర్పాటుకు సంబంధించిన భాగాలు నిరుపయోగమైనా, మిగతావిషయాలన్నింట్ని, ముఖ్యంగా రాజధాని, హైకోర్టు, విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సూచనలను ఆంధ్రశాసనసభ సభ్యులు శ్రద్ధగా విచారించాలి.

డోగ్రా భాషపట్ల కాశ్మీర్ ప్రభుత్వ అశ్రద్ధ

సంస్థాన శాసనసభలో సభ్యుల విమర్శ

జమ్ము, మార్చి 26: కాశ్మీర్ శాసనసభలో ఈ వేళ సదర్-ఇ-రియాసత్ ఉపన్యాసానికి కృతజ్ఞత తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, గులాం రసూల్ రెంజూ, సంస్థాన ప్రజల ఆశయాలను సదర్-ఇ-రియాసత్ తన ప్రసంగంలో చక్కగా వ్యక్తం చేశారనీ, ఐక్యరాజ్యసమితి యింకా కాశ్మీర్ సమస్యను న్యాయమైన మార్గంలో పరిష్కరించడానికి ప్రయత్నించక పోవటం శోచనీయమనీ, అన్నారు.

సర్దార్ కులబీర్ సింగ్ మాట్లాడుతూ, కాందిశీకుల పునరుద్ధరణ విషయంలో సంస్థాన ప్రభుత్వం చేయవలసింది యింకా ఎంతైనా వుందనీ, ప్రభుత్వం అన్నిటికన్న దీనికే ఎక్కువ ప్రాముఖ్యం యివ్వాలనీ హెచ్చరిక చేశారు.

కృష్ణదేవ్ సేఠీగారు ప్రసంగిస్తూ, జమ్మూలో ప్రజాపరిషత్తు ఉద్యమం పెట్టుబడిదారుల ప్రేరణపై ప్రారంభించబడి వారి మద్దతులో కొనసాగింది జరుగుతున్నదనీ, అయినా ఇటు సంస్థాన ప్రభుత్వం కూడా ఎన్నో లోపాలు పొరపాట్లు చేసిందనే విషయం విస్మరించరాదనీ అన్నారు.

ప్రజాపరిషత్తు అన్నా, ప్రభుత్వం అన్నా కూడా జమ్మూ ప్రజలకు ఏవగింపుగానే వుంది. పరిపాలనా వ్యవస్థలో అవినీతి పెరిగిపోయి కిందిదాకా వ్యాపించివుంది." అని ఆయన విమర్శించారు.

భాష విషయంలో కాశ్మీర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని గర్హిస్తూ, డోగ్రా భాషను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నదనీ [... illegible] జమ్మూ ప్రజలూ ప్రభుత్వానికీ మధ్య సామరస్యం ఏర్పడటం [illegible] అన్నారు.

ప్రజాసామాన్యం యొక్క ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దడానికి ప్రభుత్వం [illegible] పోయినట్లయితే, జమ్మూ ఉద్యమం [illegible] గలదని శ్రీ సేఠీ హెచ్చరిక చేశారు.

అమెరికా పాఠశాలల్లో జాతివివక్షత రద్దు

వాషింగ్టన్, మార్చి 25: అమెరికా సైనిక స్థావరాలలో ప్రభుత్వసహాయం పొందే పాఠశాలలలో జాతి వివక్షత సెప్టెంబరునుండి రద్దు అయిపోతుందని [... illegible] ఈ వివక్షత [... illegible] లో ఒకటేమాత్రమే వున్నాయట.

రక్షణ శాఖ పద్దుల పై ప్రజాసభ చర్చ

విమర్శలకు మహావీరత్యాగి సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రజా సభలో రక్షణశాఖ పద్దులపై నేడు మళ్లీ చర్చ జరిగింది. [illegible] చర్చకు సమాధానమిచ్చారు. [... illegible]

రక్షణ శాఖ మంత్రి మహావీరత్యాగి చర్చ ప్రారంభిస్తూ భారత సైన్యముయొక్క శక్తిసామర్థ్యములను, సైన్యపు [illegible] ప్రశంసించి, [... illegible] ప్రభుత్వంవారు [... illegible] కలిగివుంటారని అన్నారు.

భారత సైన్యంలో బ్రిటిష్ అఫీసర్లనుగూర్చి చేసిన విమర్శకు సమాధానమిస్తూ త్యాగి ఇలా అన్నారు: 1952 నాటికి భారత సైన్యంలో బ్రిటిష్ ఆఫీసర్లు వుండేవారు. ఇద్దరు ముగ్గురు ప్రవీణులను తప్ప మిగతా యువకులు మాత్రం వుంచవచ్చు. 1948 సం॥ నుంచి సైన్యంలో బ్రిటిష్ అఫీసర్ల సంఖ్య క్రమేపి తగ్గుతున్నది. ఇప్పుడు సేనలో 57 మంది, నావికాదళంలో 46 గురు విమానదళంలో 9 మంది మాత్రం ఉన్నారు. ఈ 3 దళాలలో కొందరు సివిలియనులువున్నారు. సైన్యంలో 17 గురు, నావికాదళంలో 10 మంది, విమానదళంలో 84 గురు, సివిలియనులున్నారు. సైన్యమును భారతీయం చేసినంత త్వరగా నావికాదళమును భారతీయం చేయడం వీలుపడడంలేదు. నావికాదళాభివృద్ధి, వైమానికదళాభివృద్ధి సంతృప్తికరంగా జరుగుతున్నది. వీటి అభివృద్ధి విషయమై ఆందోళనపడవలసిన అవసరం లేదు. అవాంతర సమయములో ప్రజలకు కావలసిన వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలను యుద్ధోత్పత్తి పరిశ్రమలుగా మరల్చేందుకు ఏర్పాటు యిదివరకే ఉన్నాయి."

చైనాలో భారత సైనికులు సాంస్కృతిక-ఆర్థిక కార్యకలాపాలు సాగించడంలో కష్టాలువున్నాయి. చైనా సైన్యం చాలా పెద్దది. మన సైన్యం చిన్నది.

విమానదాడి రక్షణలో ప్రజలకు శిక్షణ యివ్వడం అవసరము. ఇట్టి శిక్షణగాను ప్రజలకు భీతావహం కలిగిస్తుంది. విదేశీయ విమానాలు భారతదేశంలోనికి వచ్చే అవకాశం బహుస్వల్పంగా ఉన్నది. ప్రజలందరికీ నిర్బంధ సైనిక శిక్షణ యిస్తే బాగుంటుందని చెప్పి సంతోషించేవారు ఉండరు. కాని ద్రవ్యం తక్కువగా వున్నది. నేషనల్ క్యాడెట్ కోరు కార్యకలాపాలను విస్తరించదలుస్తున్నాము.

రాయలసీమలోను, మదరాసులోను కరువులు రావడంలో సైన్యం ప్రశంసనీయమైన సేవచేసింది. మిడతల సంహారంలోను, వరదల సందర్భములోను కూడా సైన్యం ప్రశంసనీయమైన సేవచేసింది. తూర్పు సరిహద్దున సైనిక ప్రాముఖ్యంగల ప్రదేశాల్లో సైన్యం రోడ్లు నిర్మిస్తున్నది."

ఇంకా ఇద్దరు సభ్యులు మాట్లాడిన తర్వాత సభ సమాప్తమైంది.

సభ్యుల నిర్బంధం

ఢిల్లీ అధికారులు ముగ్గురు సభ్యులను అక్రమంగా నిర్బంధించిన విషయమై విచారణచేయాలని రాజేంద్ర నారాయణ సింగు ప్రతిపాదించారు.

ఈ కేసు యింకా కోర్టులో విచారణలో ఉండడంవల్ల దర్యాప్తు పరిమితంగా ఉండాలని డా॥ కట్జూ అన్నారు.

ఈ కేసుకు సంబంధించని అంశాలను గూర్చి సభవారు చర్చించవచ్చునని డిప్యూటీ స్పీకరు నిర్ణయించారు.

రాజేంద్ర నారాయణ సింగు మాట్లాడుతూ ముగ్గురు సభ్యుల నిర్బంధము రాజ్యాంగ నిబంధన 22 నకు విరుద్ధము. ప్రభుత్వం వారు నేరస్థులైన అఫీసర్లను రక్షిస్తున్నారు. ఇది చాలా శోచనీయము, [illegible] అని అన్నారు.

ఇద్దరు సభ్యులు ప్రతిపాదనను బలపరిచారు. హోంశాఖ మంత్రి సమాధానమిచ్చిన తర్వాత ప్రతిపాదనను ఓటుకు పెట్టగా అది వీగిపోయింది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 61 రు ఓటుచేశారు.

హద్దుమీరివచ్చే విమానాలను కూల్చివేస్తామని గ్రోమికో

— రాజకీయ సంఘంలో స్పష్టీకరణ

యునైటెడ్ నేషన్స్, మార్చి 26: ఇనుపతెర వెనుక వున్న దేశాల సరిహద్దులను అతిక్రమించిన అన్ని ఇతర దేశాల విమానాలను [illegible] రాజ్యాలు కూల్చివేసి తీరతాయి, అన్న సంగతిని, నేడు రాజకీయ సంఘంలో రష్యా ప్రతినిధి గ్రోమికో స్పష్టంగా చెప్పివేశారు.

"[... illegible]" అని [... illegible] మాటలు చెప్పారు.

ఇక ఏప్రాంత పనులను ఆప్రాంత ప్రభుత్వమే చూచుకోగలదు

అంతవరకూ పెద్ద ఖర్చులుకావలసిన పనులు ఆగాల్సిందేనని ఆర్థికమంత్రి సూచన

మదరాసు, మార్చి 26: అసెంబ్లీలో ఇవ్వాళ 1952-53 సం॥ తాలూకు అదనపు గ్రాంట్లపై చర్చ జరిగింది. స్పీకరు శ్రీ శివషణ్ముగం పిళ్లై అధ్యక్షత వహించారు.

(సభ్యుల) చర్చ ముగిసిన తర్వాత ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు బడ్జెట్ అంచనాలకు మించి, కొత్త సర్వీసులకు అయిన అదనపు ఖర్చులకు సంబంధించిన పద్దులను చర్చించవలసిందని కోరి చివరికి తాను సమాధానం ఇస్తానని చెప్పారు.

శ్రీ చండ్ర రామలింగయ్య (దివి-కమ్యూనిస్టు) కృష్ణ ఆనకట్ట మరమ్మతులను ప్రభుత్వం ఏమీ చేయటం లేదు. ఎక్కడనుండి ఖర్చు పెడితే నాకెందుకు అని గ్రామ పెద్దలవలె మంత్రిగారు సమాధానం ఇచ్చారు. [illegible] కోడ్ బ్రిడ్జిని నిర్మించి ఆనకట్ట క్రింది భూములన్నిటికీ నీరు సప్లయి అయ్యేటట్లు చేయాలి. జమీందారీల రద్దు చట్టము వారికి పరిహారం ఇచ్చేందుకు మాత్రం ఉపయోగపడుతున్నది. దివి సీమను మలేరియా ప్రాంతముగా ప్రకటించి నివారణ చర్యలు అమలు జరపాలని అన్నారు.

శ్రీ బి. సి. కొండయ్య (ఆత్మకూరు-స్వతంత్ర): "ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత అయినా దుర్భిక్షము [illegible] గురించి ఆలోచిస్తుందనే ఆశతో ప్రధాన మంత్రి ప్రకటనను అభినందిస్తున్నాను. బంజరు భూములను వేలం వేయుటం చాల అన్యాయం. ఇందువలన పేదవారికి అన్యాయం జరుగుతోంది. కనీసం 8 సం॥ నుండి సాగు చేసుకుంటే వారికి పట్టాలు ఇవ్వటం కనీస ధర్మం. హరిజనులు అనేక స్థలములలో [illegible] బాధపడుతున్నారు. అడవుల శాఖవారు రైతులను సగం పుల్లరికట్టాలని నిర్బంధిస్తున్నారు. లంచం కేసులను తెలియజేసినా ప్రభుత్వం ఏమీచర్య తీసుకొనుటలేదు. మైనరు ఇరిగేషన్ పనులు సగం సగం చేసి వదలివేస్తున్నారు. ధనం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం జాగ్రత్తవహించాలని అన్నారు.

శ్రీ కారెం శాపన్నదొర (భద్రాచలం-ప్రజా) రాయలసీమ [illegible] ఇతర జిల్లాలకు కూడ వ్యాపించింది. దానిని అదుపుచేసే దమ్ము ప్రభుత్వానికి లేకుండా వుంది. ఉద్యోగులలో అవినీతిని గురించి నిర్దుష్టమైన కేసులు చూపినా ప్రభుత్వం ఏమీచర్య తీసుకోలేదు. మద్యనిషేధము కట్టుదిట్టముగ అమలు జరుపుట లేదు. పూర్వం కంటే త్రాగుడు ఎక్కువ అయింది. కనుక మద్యనిషేధమును రద్దు చేయాలి. మాదుల ఎస్టేటుకాపువారు పోడు వ్యవసాయమునకు కలపతీసుకొనుటకు అభ్యంతరాలు కలుగచేస్తున్నారు. ఏజన్సీ ప్రజల కష్టాలను గురించి మంత్రిగారిని విచారించ కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (రాజంపేట-కాంగ్రెసు) హరిజన సమస్యలు గురించి మాటలాడారు.

శ్రీ సి. పుండరీకాక్షాచారి ([illegible]రం-కృషికార్) చీరెలు దోవతులు నేతను రిజర్వు చేసినంత మాత్రమున చేనేతవారి సమస్యపరిష్కారము కాదు. నూలుసప్లయి చేసి, చేనేత వస్త్రాలకు సేల్సుటాక్సును రద్దు చేయాలి. చేనేతవారి సమస్యల పరిష్కారమునకు శ్రీ కోటయ్యగారు అనేక సూచనలు చేశారు, వానిని అమలుజరుప కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో ఆహారోత్పత్తికి ప్రభుత్వం శ్రద్ధవహించుటలేదు. మామూలు మరమ్మతులను కొనసాగించుటకు ప్రత్యేకముగ సిబ్బందిని నియమించాలి. మరమ్మతులను కొనసాగించుటకు ప్రత్యేకముగ ఇంజనీరింగ్ సిబ్బందిని నియమించాలి. శ్రీకాకుళం తాలూకా కేంద్ర ఆస్పత్రిని అభివృద్ధిచేయాలి. నాగావళి పైన వంతెన నిర్మించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి-కమ్యూనిస్టు) ప్రభుత్వం ఖర్చు చేసే డబ్బుపూర్తిగా ప్రజల సౌకర్యాలకొరకు వినియోగం కావటం లేదని చెప్పారు. పోలీసులపై ఖర్చు ఎక్కువ అయింది. అనంతో దండుగ. ఇరిగేషన్ క్రింద ఖర్చు అవుతున్నా వ్యవసాయం పని జరుగకపోవటంవలన ఉత్పత్తి పెరుగుటలేదు. కేవలం [illegible] మాత్రం బాగుపడుతున్నారు. ఒక పెద్ద ప్రాజెక్టును చేపట్టి నిర్మించుటకు పూనుకోలేదు. ప్రజలు కోరుతున్న నందికొండను గురించి ప్రభుత్వం విముఖముగవుంది. నందికొండ ప్రాజెక్టు పరిశీలనలో కుంభకోణం జరుగుతుందనే అనుమానం ప్రజలలోవుంది. ప్రజలను సహకరించి ఉత్పత్తి పెరిగే ప్రాజెక్టును ప్రభుత్వం నిర్మించాలని అన్నారు. సమాజాభివృద్ధి కార్యక్రమము ఎంతో [illegible] కమ్యూనిటీ ప్రాజెక్టుకూడా అంతే. వీనిక్రింద ఖర్చు పెట్టటం వృధా దండుగ అని అన్నారు.

శ్రీ దర్శి లక్ష్మయ్య (మంగళగిరి-కమ్యూనిస్టు) బడ్జెటును ఒక గారడీగ, ఆంధ్రప్రాంతానికి అన్యాయముగ తయారు చేశారు. ఆంధ్ర ప్రాంతంలో ప్రాజెక్టులు, రోడ్లు మొదలయిన పనులు ఏవీ జరుగలేదు. ప్రభుత్వం అన్ని విషయాలలో సంకుచితంగా వ్యవహరిస్తున్నది. పరిహారంలేకుండా జమీందారీలను రద్దుచేసి భూమిని వ్యవసాయ కూలీలకు పంచాలి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతోందనే కడుపుమంటతో ప్రభుత్వం ఆంధ్రప్రాంతానికి అన్యాయం చేస్తున్నది. ఆనకట్ట మరమ్మతులను గురించి జరుగుతున్న అశ్రద్ధను చూస్తే ఈ విషయం తెలిసిపోతుంది. అడవులలోని బంజరులు సాగుచేసుకొనే వారికి మంజూరు చేయాలని అన్నారు.

శ్రీ హెచ్. రామలింగారెడ్డి (అదోని-స్వతంత్ర) కమిషన్ ఏజంట్లు వర్తకులు కారు. కనుక సేల్సుటాక్సు విధించుట న్యాయంకాదు. ఈ విషయం అస్పష్టంగ వున్నందున లిటిగేషన్కు దారితీస్తోందన్నారు. ప్రధాన పరిశ్రమలను వికేంద్రీకరించిన ఎడల అన్ని ప్రాంతాలు వృద్ధిఅవుటకు వీలవుతుంది.

శ్రీ ఇ. టి. కోసల్రాం మాట్లాడుతూ [illegible] విచారణలోకూడ పక్షపాతం కనిపిస్తోందనీ మంత్రిగారి జిల్లాఅయిన కోయంబత్తూరుకు ఎక్కువ ధనసహాయం ఇచ్చి మిగిలిన దక్షిణాది జిల్లాలకు ఎక్కువ సహాయం చేయలేదని అన్నారు.

శ్రీ కంకిపాటి వీరన్న పడాల్ (గోలుగొండ-స్వతంత్ర) ఏజన్సీ ప్రాంత ప్రజలకు రాకపోక సౌకర్యాలులేక కష్టాలు పడుతున్నారు. మలేరియా లాటి రోగములతో బాధపడుతున్నారు. 8 సం॥ ములగ ఏజన్సీ ప్రజలకు సౌకర్యాలు కలుగచేయాలని చెప్పారు. కాని కాంగ్రెసు ప్రభుత్వం వారిని గురించి ఏమీ చేయలేదు. ఇది చాల విచారకరమైన విషయం. పెద్ద వలసరోడ్ నిమిత్తం ప్రతిసంవత్సరం డబ్బు ఇవ్వటం పని జరుగక ఆ మొత్తం వాపసు తీసుకోబడుతున్నది. ఇప్పటికైనా ఏజన్సీ ప్రజలకు సౌకర్యాలు కలుగచేస్తారని ఆశిస్తున్నాను. ఏజన్సీలో మద్యనిషేధం అమలు లేదని చెప్పారు. కాని ఇక్కడ ప్రజలకు కల్లనుండు అలవాటున్నది. వారికి ఆ విషయంలో ఇబ్బంది లేకుండా చేయాలి. విద్య, వైద్య సౌకర్యాలు ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బల్లా సుబ్బారాయుడు (తాడిపత్రి-ప్రజా) ప్రతికూల కాలమాన పరిస్థితులవల్ల వరుసగ మూడు సంవత్సరములనుండి నా నియోజక వర్గంలో పరిస్థితులు దుర్భరంగ వున్నాయి. అయినా సహాయ కార్యక్రమం ఎక్కువగ జరుగలేదు. ప్రజలలో ప్రతిఘటన శక్తి పూర్తిగా సన్నగిల్లిపోయింది, సరిపడే చర్యలు తీసుకొని ఎడల పరిస్థితి చేయి మించిపోతుందని భయంగ వుంది. సహాయ కార్యక్రమములను ప్రారంభించి గంజి కేంద్రములను ఎక్కువగ ఏర్పాటు చేసి, [illegible] గంజి కేంద్రాలను గ్రామప్రాంతాలలో ఏర్పాటు చేయాలి. మలేరియా నిరోధక చర్యలను అమలు జరపాలి. అనంతపురంజిల్లాలో పోలీసులలో అవినీతి లంచగొండితనం ఎక్కువ అయింది. అందువలన హత్యలు ఎక్కువ అయ్యాయి. పోలీసుల నిర్లక్ష్యంవల్ల దొంగతనములు, హత్యలు ఎక్కువ అయ్యాయి. ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. విద్యుచ్ఛక్తి విస్తరణకు ప్రజలనుండి సహాయం రావాలనే నియమం వల్ల వెనుకబడిన ప్రాంతాలవారికి నష్టం కలుగుతుంది. [... illegible] జిల్లాల్లో అవినీతి ఎక్కువ అయింది. తూర్పు పంజాబ్ నుండి దిగుమతిని పనికిరాని కెల్లం దిగుమతిని అరికట్టాలని కోరారు.

శ్రీ మాల కొండయ్యగారు ఈ బడ్జెటువల్ల సామాన్య ప్రజానీకానికి యే మాత్రం ఉపయోగంలేదు. పై పెచ్చు [illegible] ఉపయోగపడుతోంది. ప్రభుత్వానికి సామాన్య ప్రజానీకంనుండి వచ్చే డబ్బు వారికి ఉపయోగించబడకుండా [illegible] కొన్ని తరగతులవారి [illegible] విశేషంగా వ్యయమవుతున్నది. సాధారణ జనులకు [illegible] ఏవిధంగా సహాయకారి అవుతున్నదో కూడా తెలియకున్నది. సామాన్య ప్రజానీకంలో ముఖ్యంగా హరిజనులు, చేనేత పారిశ్రామికులు చాలా మంది నిరుద్యోగముతో బాధపడుతున్నారు. ఆ సమస్య పరిష్కరించుటకు ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోకున్నది.

శ్రీ తరిమెల నాగిరెడ్డి గారు: (కమ్యూ)(అనంతపురం) నేను రెండు బడ్జెటుల చర్చలో పాల్గొన్నాను. ఈ రెండు బడ్జెటులూ అసాధారణ పరిస్థితిలో చర్చించడం జరిగింది. మొదటి బడ్జెటు కాంగ్రెసు బలంలేక అధికారంలో వచ్చిన అసాధారణ స్థితిలోను యిపుడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడనున్నపుడు యీ బడ్జెటు చర్చలు జరిగాయి. రాష్ట్రాలు విడిపోయినతరువాత మన ప్రత్యేక బడ్జెటు [illegible] ప్రశాంతంగా చర్చించి ఆమోదించగల అవకాశం చేకూరుతుందని ఆశిస్తున్నాను.

పోలీసు వ్యయము చాలా ఎక్కువ అయియున్నది. మలబారు స్పెషలు పోలీసులు సాయుధపోలీసులను ఎత్తివేసి వ్యయం తగ్గించవచ్చును. జిల్లా ఉద్యోగులను చాలా మందిని అనవసరంగా పెంచియున్నారు.

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం పరిస్థితుల బట్టి యీ చర్చ చాలా క్లిష్టముగా ఉన్నట్లు తోచుచున్నదని రాష్ట్రాలు విడిపోవడానికి ఉభయులూ సౌమనస్యంతో కృషి చేయగలరని ఆశిస్తున్నానని చెప్పారు.

మంత్రి సమాధానం

ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ప్రసంగం చేస్తూ యిలా చెప్పారు. శ్రీ కోటిరెడ్డిగారు 1928 సం నుండి ఎడతెగకుండా అసెంబ్లీ సభ్యులుగా నున్నట్టు స్పీకరుగారు తెలిపి ఆయన అసెంబ్లీ వీడిపోవాలని చెప్పినారు. ఆయనకు నేను మనఃపూర్వకమైన అభినందనలను తెలుపుతున్నాను. వారి అనుభవము ఆంధ్ర శాసనసభకు బాగుగ తోడ్పడగలదని ఆశించుచున్నాను.

నేడు వాతావరణమంతా ఆంధ్ర రాష్ట్ర అవతరణ భావాలతో నిండి పోయి యీ చర్చ యొక్క ఒక కృత్రిమంగానుండటం నిజమే అన్నారు. అదనపు ఖర్చుల గురించే చర్చించమని కోరిన సభ్యులుకూడా ఇతర చర్చ చేశారు. జమీందారులకు నష్టపరిహారం యివ్వరాదని సూచన చేయబడింది. ఈ విషయం [illegible] కోర్టు తీర్పుల వల్ల [... illegible] చట్టప్రకారం ప్రభుత్వం ప్రత్యేకించియుండాలి. మిగిలినది [illegible] లో ఉండాలి. ఆవిషయం అసలుబడ్జెటు చర్చించినపుడు చర్చించవచ్చును.

[... illegible] మంత్రి [illegible] బ్రిడ్జిని [illegible] అని యన్నారు. ఇంతవరకూ ప్రభుత్వం [... illegible] కాని విభజన జరిగేలోగా అనుమతిచ్చినా పరిశోధన పని జరగాలి కనక పని ప్రారంభించడం నూతన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం పైనే యుంటుంది. వారు ఆ పని త్వరగా చేయగలరని నమ్ముచున్నాను.

కొన్ని పనుల విషయంలో కొన్ని నిర్ణయాలు జరపడానికి కూడా యీ విభజన కారణమయింది. ఏ పనిచేసినా మా ప్రభుత్వం అనుమానాలకు తావుంది. కాని అవసరమైన [illegible] పనిసాగిస్తున్నాము. [illegible] కొరకు కరవు పనులను [illegible] చేయము.

ఖైదీలను విడుదల చేయడం గురించి విన్నవించారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం వచ్చినాక యిపుడు మేము ఖైదీలందరిని విడుదలచేస్తే తమకు కష్టం కలుగునని కోరవచ్చు. ఆంధ్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి అల్లరిమూకలను రాజాజీ విడుదల చేశాడని నిందిస్తారు. కనుక ఆ విధంగా భయపడుచున్నాము. ముఖ్యమంత్రి కూడా అదే చెప్పెను. సగంమందికి పైగా రాజకీయ ఖైదీలను విడుదల చేశాం, సుమారు 100 మంది మాత్రమే ఉన్నారు. ఇపుడు రాష్ట్ర విభజనకు నిర్ణయం జరిగినది కనుక వారి విడుదల విషయమై యింకా సంశయముగా ఉంది. మంత్రి పట్టాభిరామరావు గారు ఏదో అనగా సభా నాయకుడు శ్రీ పట్టాభిరామరావుగారు మంచివారు అందరిని విడుదల చేస్తారన్నారు.

శ్రీ నాగిరెడ్డిగారు చెప్పినట్లుగా స్నేహభావంతో విడిపోవడానికి ఎల్ల విధాల తోడ్పడగలమని సభా నాయకుడు హామీ యిచ్చారు. అంతటితో సభ రేపటికి వాయిదా పడింది.

నేపాల్ పోలీసులపై నేరారోపణలు

ఖాట్మండూ, మార్చి 25: నేపాళ [illegible] అరెస్టుచేసిన 41 మంది [illegible] సిబ్బందిపై ఆరోపించబడిన నేరములను గురించి దర్యాప్తు జరపాలని [illegible] తెలిపింది.

ఈ [... illegible] ప్రకారం చేస్తున్నట్లు [illegible] వెల్లడించింది.

'పెదనందిపాడు హైలెవల్ కాలవ పనిప్రారంభించాలి'

పబ్లిక్ వర్క్సు మంత్రికి విజ్ఞప్తి

మదరాసు, మార్చి 26: విజయవాడ దగ్గర కృష్ణానదికి దక్షిణపుగట్టున హెడ్ కట్టి ఉండవల్లివారు సమీపముగుండా పెదనందిపాడు హైలెవల్ ఛానల్ను త్రవ్వి గుంటూరు మెట్టప్రాంతాలకు మంచినీటివసతి, ఇరిగేషను వసతులు కల్పించాలని" మంగళవారం కృషికార్ లోక్ పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, పెదనందిపాడు హైలెవల్ ఛానల్ ఇరిగేషను కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. వి. శివయ్యగార్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ [illegible] రంగారెడ్డిగారికి రాయబారంవెళ్లి విన్నవించారు.

వీరు మంత్రిగారికి ఒక విజ్ఞప్తిని సమర్పిస్తూ, "విజయవాడదగ్గర కృష్ణానదికి దక్షిణపుగట్టున హెడ్ కట్టి, ఉండవల్లివారు సమీపముగుండా ఈ కాలువను త్రవ్వుటకు యీస్కీమును తయారుచేసినారనియు, ఈకాలువ 80 మైళ్లు నిడివికలిగి, గుంటూరుతాలూకాలోని మెట్టప్రాంతములకు మంచినీటివసతి, ఇరిగేషన్ సౌకర్యములకు ఉపయోగపడుననియు తెలిపారు. యీ ప్రాంతములోని తక్కెళ్లపాడు, బుడంపాడు, అనంతవరప్పాడు, [illegible]మూడి, కొప్పటపాడు, [illegible] గ్రామములవారు మంచినీటికొరకు 4, 8 మైళ్ళదూరము పోయి తెచ్చుకొనుచు యమయాతన అనుభవించుచున్నారనియు, యీవిధముగా యీ గ్రామములు సంవత్సరకాలములో 6 మాసములు కష్టపడవలసివచ్చుచున్నదనియు చెప్పిరి.

1952 వ సంవత్సరములో తయారుచేసిన యస్టిమేటుప్రకారము యీ స్కీము రు. 68,19,000 అగుననియు, 27,400 యకరములకు నీరు లభించుననియు, తెల్పియుండిరి. యీ స్కీముకు ఖర్చులో 1/3 వంతును యీమూడు సంవత్సరములలో చెల్లించుటకు రైతులు సిద్ధముగానున్నారని తక్కెళ్ళపాడులో జరిగిన రైతు మహాసభలో ప్రభుత్వమువారికి రైతులు విజ్ఞప్తి చేసియున్నారనియు తెలిపిరి. వెంటనే ప్రభుత్వమువారు యీస్కీమును అమలు జరుపవలసినదిగాను, రైతులు చెల్లించు వాటాను ప్రభుత్వమువారు [illegible] పనులు చేయవలసినదిగాను మంత్రిగారికి విన్నవించినారు.

మంత్రిగారు ప్రతినిధులు చెప్పినది సావధానముగా విని, యీవిషయమును గురించి [... illegible] తగుచర్యలు తీసుకొందుమని వాగ్దానము చేసినారు."

ఫ్రెంచి ఇండియాతో కస్టమ్సు ఒప్పందం

జరగదని ప్రజాసభలో నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 26: భారతదేశము నందలి ఫ్రెంచి భూభాగంతో కస్టమ్సు ఒప్పందం చేసుకునే ప్రయత్నమేమీ లేదని ప్రధాని పండిత నెహ్రూ నేడు ప్రజాసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారు.

ఫ్రెంచి భూభాగాల్లో జాతీయవాదులను భీతచిత్తులను చేస్తున్నారని, దొంగ వ్యాపారం సాగుతున్నదని చేసిన ఆరోపణలను ఐక్యరాజ్య సమితిలో ఫ్రెంచి ప్రతినిధి నిరాకరించిన [illegible] చర్చలు అనవసరంగా భావించబడినట్లు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ చాందా చెప్పియుండెను.

యురేనియమ్ ఫ్యాక్టరీ

అణుశక్తి కమిషను యాజమాన్యమున స్థాపించబడనున్న యురేనియమ్-థోరియమ్ ఫ్యాక్టరీ బొంబాయిలో స్థాపించబడుతుందని సహజ సంపత్తి, శాస్త్ర పరిశోధన శాఖ ఉపమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 18 మాసాల్లో యీ పని ప్రారంభిస్తుందని తెలిపారు.

బర్మాకు భారత వైద్యులు

201 మంది భారత డాక్టర్లను బర్మా ప్రభుత్వం వారు [illegible] కున్నారు. ఇంతవరకు 108 డాక్టర్లు బర్మాకు వెళ్లారు. అని చాందాగారు మరొక ప్రశ్నకు సమాధానముగా తెలిపారు.

పాకిస్థానీల అక్రమ ప్రవేశం

భారతదేశంలోనికి అక్రమంగా ప్రవేశించినందుకు రాజస్థాన్ సరిహద్దు పోలీసులు ఫిబ్రవరి ఆఖరువరకు 416 పాకిస్థానీలను పట్టుకొన్నారని ప్రధాని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

[illegible] పర్వతారోహణ [illegible] ఒక స్విస్ జట్టు, ఒక జపానీస్ జట్టు, ఒక బ్రిటిష్ జట్టు, ఒక [illegible] జట్టు [... illegible] ప్రభుత్వం [illegible] అని ప్రధాని నెహ్రూ ప్రజాసభకు తెలియజేశారు.

ఈసాలుకు అదనపు ఖర్చు క్రింద దాదాపు 20 కోట్లు

రాష్ట్ర శాసనసభ ఆమోదం

మదరాసు, మార్చి 27 : మదరాసు అసెంబ్లీ ఇవ్వాళ 1952-53 సంవత్సరంలో అదనపు వ్యయమునకు సంబంధించిన కొన్ని డిమాండు లను దర్పించి రు 19,73,63,100 లను మంజూరు చేశారు.

మద్య నిషేధమంత్రి శ్రీ వి. సి. పళనిస్వామి గౌండర్ ప్రశ్నోత్తరములు ముగియగనే స్టేటు ఎక్సైజు ఖర్చుల నిమిత్తం రు 2,29,700లు మంజూరు చేయవలసిందని కోరారు.

"మద్య నిషేధశాఖ ఉద్యోగుల జీతమును పెంచుటవలన రు 21600 ల ఖర్చు పెరిగింది. ఇందులో రు 6600 లు ఈ డిమాండులో చేరింది. మద్యనిషేధశాఖకు ప్రయాణ బత్తెలు పెంచుటవలనూ, మోటార్లకు మరమ్మతులు ఇత్యాదుల క్రింద కూడ ఖర్చు పెరిగిందని" మంత్రిగారు పద్దును వివరిస్తూ చెప్పారు.

గీత కార్మికులకు పని కల్పించేందుకు కోస్తా జిల్లాల్లోని కొన్ని తాలూకాలలో నీరాగీతను అనుమతించాము కాని అది అంతగా జయప్రదం కాలేదు. రాయలసీమ వారుకూడ కోరుతున్నారు. నీరాగీతకు అనుమతిని ఇచ్చే విషయం ఆలోచించి చెబుతామని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు కోతను ప్రతిపాదిస్తూ సత్తెనపల్లి తాలూకాలలోని సహకార సంఘాలకు నీరాగీతకు అనుమతి ఇవ్వాలని చెప్పి ప్రభుత్వ మద్యనిషేధ విధానమును విమర్శించారు.

శ్రీ వైకుంఠ బలిగ మద్య నిషేధ విధానమును బలపర్చారు.

శ్రీ కె. రామయ్యచౌదరి (ఉదయగిరి-ప్రజా) ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతున్న సమయంలో మద్యనిషేధ విధానమును పునర్విమర్శించవలసి వుంటుందని అన్నారు. డాక్టర్ వాంఛూ ఆంధ్ర రాష్ట్రంలో ఆర్థిక లోటును తీర్చటానికి మద్యనిషేధమును రద్దు చేయాలని సూచించారు. ప్రజలు తినుటకు తిండి లేనప్పుడు మద్యనిషేధమును రద్దు చేయాలని అన్నారు.

శ్రీ రాజాసాగి సూర్యనారాయణ రాజు (పాయకరావుపేట-స్వతంత్ర) మద్యనిషేధం సరిగ అమలు జరుగుట లేదని అందువలన రద్దు చేయాలని కోరారు. మద్యనిషేధమును రద్దు చేసిన లోటు తీరుటయే గాక ప్రాజక్టులను కూడ నిర్మించుకోవచ్చు. రాజగోపాలాచారి మద్యనిషేధంవల్ల పేదవారు నగలు చేయించుకుంటున్నారని చెప్పారు. దొంగసారాయిని అమ్ముకొని నగలు చేయించుకుంటున్న సంగతిని గమనించాలని అన్నారు.

శ్రీ కందప్పరామేశం (చోడవరం-కృషికార్) మద్యనిషేధం నిష్ఫలమైంది గనుక దీనిక్రింద దమ్మిడీ ఖర్చు చేయకూడదన్నారు. శాసనంద్వారా ఈ దురలవాటు మారదని చెప్పారు.

శ్రీ మైనేని లక్ష్మణస్వామి (కంకిపాడు-కమ్యూనిస్టు): ఆంధ్రలో నీరాగీత జయప్రదం కాదనే అనుమానం అవసరంలేదు. నీరాగీతకు అనుమతి ఇచ్చేవిధానమును మార్చుకోవాలి. సారా వేలం పాటల రిజిస్ట్రేషన్ చాల ఇబ్బందిగ వుంది. ఆంధ్రదేశము అంతటా ఈ స్కీమును అమలు జరపాలి. మద్యనిషేధం గ్రామాల్లో కరువు బాధించుకోవటం మాత్రం పనికివస్తోంది. పేరస్తులు పట్టుబడుటలేదు. ధట్టం అనులుకంటె ఉల్లంఘన ఎక్కువగ వుందని అన్నారు.

శ్రీ కందస్వామిగౌండర్ (పలనాడు-స్వతంత్ర) కోతను బలపర్చారు.

శ్రీ గౌతులచ్చన్న (సోంపేట-కృషికార్) ప్రజల నైతికస్థాయి పెరుగనంతవరకు మద్యనిషేధం జయప్రదమవుట కష్టం అన్నారు. నీరాగీతను అన్ని జిల్లాలకు వర్తింపచేయాలి.

శ్రీ కిరణ్ణవదాల్ (గోలుకొండ-స్వతంత్ర): మద్యనిషేధమును రద్దు చేసి ఐచ్ఛికమైన విద్యావిధానముకు వినియోగించాలి.

శ్రీ తరిమెల నాగిరెడ్డి (అనంతపురం కమ్యూనిస్టు) మద్యనిషేధం ఎక్కడ అమలు జరుగుతోంది ఇందు నిమిత్తం దేనికి ఖర్చు అవుతోంది తెలియజేయాలని అన్నారు. నీరాగీతను అన్ని జిల్లాలకు వర్తింపజేయాలని అన్నారు.

మద్యనిషేధమంత్రి చర్చకు జవాబు యిస్తూ మద్యనిషేధం ప్రభుత్వవిధానం మార్చుకోదన్నారు. ప్రపంచాభిప్రాయం మద్యనిషేధమునకు అనుకూలంగ వుంది. అమెరికాలో విఫలంకాలేదని అంటూ వాదించుకున్నారు. ఇది కేవలం రాష్ట్ర సమస్య కాదు. వ్యాక్సి వాంఛూ ఆర్థికశాఖ విషయాలను గురించి విచారించ కోరబడ్డారు. కాని సైనిక స్థితిని గురించి విచారించలేదు. కనుక వారి సిఫార్సు సరికాదు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంవారి సిఫార్సు ఆమోదిస్తారో లేదో అది వారి ఇష్టం. నిమ్న జాతుల ప్రతినిధులు అనేకమంది నిషేధాన్ని బలపర్చారు. వారిసంక్షేమానికి అది ఉపయుక్తమన్నారు. కనుక మద్యనిషేధం కొనసాగించాలి కొనసాగించాలని సూచించారు.

మద్యనిషేధం తొలగించటమా లేదా అనే విషయాన్ని ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ఆ ప్రభుత్వం ఆలోచించుకోవచ్చును. అల్లాగే శేషించిన రాష్ట్రంకూడ ఎప్పటికప్పుడు విమర్శ చేసుకుంటూ వుంటుంది. ఇటీవలనే నీరాగీతకు అనుమతి ఇవ్వబడింది. అది ఎల్లా అమలు జరుగుతోందో చూస్తాం. తరువాత నిర్ణయించుకుంటాం.

అంతటితో సభవారు స్టేటు ఎక్సైజు పద్దును ఆమోదించారు.

జిల్లాపరిపాలన చిల్లర ఖర్చు అపద్దు

మదరాసు రివిన్యూమంత్రి శ్రీ ఎం. ఏ. మాణిక్యవేలునాయకరుగారు 1952-53 కి. అదనపు ఖర్చుక్రింద జిల్లా పరిపాలన చిల్లర వ్యయాల పద్దుకు రూ. 812500 మంజూరు చేయాలని ప్రతిపాదించారు. తాలూకాలలో సిబ్బందికేగాక తాత్కాలిక అదనపు సిబ్బందికికూడా జీతాలక్రింద చేయవలసినఖర్చు యిదివరకు గ్రాంటు అయిన 15.74 లక్షల కంటె ఎక్కువగా నుంటున్నది. ఈ గ్రాంటులో మిత వ్యయంవల్ల రూ. 7.64 లక్షలు మిగుల్చుకోవచ్చును. ఆమొత్తం పోను మిగతా మొత్తమైన రు. 810000 సప్లిమెంటరీ బడ్జెటులో చేర్చబడింది.

ఏజెన్సీ ప్రాంతలలో గిరిజనులు, భూములు లేని నిరుపేదలకు 4 సహకార లాండు కాలనైజేషను స్కీములను ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించియున్నది. ఈస్కీములు గన్నవరం పోడవరం, జీలుగుమిల్లి, అమీరాబాద్ లలో అమలుపరుప నుద్దేశింపబడియున్నవి. ఈస్కీములవల్ల మొత్తం మీద 3600 ఎకరములలో 340 కుటుంబాలకు నివాసాలు ఏర్పాటుఅవుతుంది. మొదటిసంవత్సరం యీ పనులకు రూ. 422860 ఖర్చు కావచ్చని అంచనా యున్నది. ఇండియా ప్రభుత్వం ఇందుకు రు. 80600 సహాయం చేయటానికి సమ్మతించియున్నది. రాష్ట్రప్రభుత్వము యీపనినిమిత్తం యీవిధానికి 1 లక్ష రూపాయలు మంజూరు చేసియున్నది. అయితే ఈ సంవత్సరం ఈ స్కీముల పని విశేషంగా జరుగకపోయే కారణంచేత రూ 2500 మాత్రం ప్రారంభ ఖర్చులనిమిత్తం అవసరమైయుండునని యీ స్వల్పమొత్తమునూ టోకలిపి సప్లిమెంటరీగ్రాంటుక్రింద రూ 8,12,500 లను కోరుచున్నాము.

శ్రీ కృష్ణగారు (కమ్యూ)- కోత తీర్మానం ప్రతిపాదిస్తూ ఇలా చెప్పారు: మద్యనిషేధం చాలా జయప్రదంగా నున్నదని ప్రభుత్వం అనుకొంటున్నది గాని నిజంగాచూస్తే చాలాజిల్లాలలో అదివిఫలమై పోవడమేగాక ఉద్యోగులే లాభంపొందుచున్నారని చెప్పారు. నిజాంపట్నంలో మాజీ సైనికులకు కాలనైజేషను స్కీము మంజూరుచేసి అనేకసంవత్సరాలైనను స్కీముఅమలు జరుగకున్నది. భూములు బంజరుగానే నున్నవి. ఇక్కడ ప్రకారం జిల్లాపరిపాలనా వ్యవహారాలు నిమ్నాత్రిం క్రమంగా సాగడంలేదన్నారు. సబుకుబడి ప్రభుత్వంయొక్క ఆదరణగల అసాముల మాటలు సాగుతవిగాని సామాన్యుల మొరలను వినేవారు యెవరూ లేరన్నారు.

శ్రీ పి. కె. రాజా (శ్రీవిల్లిపుత్తూరు-స్వతంత్ర) ప్రజలకు సౌకర్యాలుకలుగచేయకుండా ఖర్చులను పెంచుతూ పన్నులను పెంచటం న్యాయం కాదని అన్నారు. ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. కాని పని ఏమాత్రం జరుగుటలేదు.

శ్రీ సి. పుల్లారెడ్డి (నందికొట్కూరు కమ్యూనిస్టు) నా తాలూకాలో 82 చెరువులు తెగిపోతే మరమ్మత్తులు సరిగా జరుగలేదు. పంటలు పోయినా రిమిషనులు ఇవ్వలేదు. కంభం, బనగానపల్లి, నీరుపెట్టి, కోయిలకుంట తాలూకాలలో రిమిషనులు ఇవ్వలేదు. అక్రమంగా అప్పులు ఇవ్వటంలో అన్యాయం జరుగుట లేదు. జిల్లా అధికారి తహసీల్దారుకు పని చేయకుండా ప్రజలకు న్యాయం చేయుటలేదు. కలెక్టరు నిర్లక్ష్యంగురించి జిల్లాయం. యల్. ఏ. లు ముఖ్యమంత్రికి అర్జీ యిచ్చియున్నారు. కాని ముఖ్యమంత్రినుంచి ఎట్లాంటి సమాధానం రాకపోవుటయే గాక చర్య తీసుకొన్నట్లు కూడ కనబడదన్నారు.

శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యన్ (పుదుకోట్టై-కృ. మా.) కేంద్ర ప్రభుత్వంవారి సమాచారమునకు సంఘం వారిని విడిచి వారును ఎందుకు పంపలేదో తెలియజేయవలసిందన్నారు. అక్కడివారేమీ లేదని బాధపడుతున్నారనీ తెలియజేయవలసిందన్నారు.

శ్రీ సంజీవా దాయనప్ప (కల్యాణదుర్గం-కాం) దుబారాగ ఖర్చు ఎక్కువ అవుతోంది. సిబ్బంది పై ఖర్చును తగ్గించాలి. అనవసరమైన శాఖలను, ఉద్యోగులను తగ్గించాలి. అందువలన చాల డబ్బు మిగులుతుంది. జిల్లాల్లో శాసనసభ్యులు ప్రజల కష్టాల గురించి తెలిపినప్పుడు అధికార్లు వెంటనే చర్యతీసుకోవుట లేదు. వారిని మందలించుట అవసరం. మద్యనిషేధం కట్టుదిట్టముగ అమలుజరుగుట లేదు. దొంగసారా ఎక్కువ అయింది. మద్యపాననిషేధం జయప్రదమవుటకు ఏవిధ చర్యలు తీసుకోలేదు.

శ్రీ పీసపాటి పుండరీకాక్షాచారి (నాగూరు-కృషికార్) శ్రీకాకుళం విశాఖపట్నంజిల్లాలో ప్రజలు జారీస్ డిక్షన్ సరిగాలేక ఇబ్బందులు పడుతున్నారు. విశాఖపట్నంజిల్లా రెండుగవిభజించిన తర్వాత కూడ వివిధశాఖల జారీస్ డిక్షన్ విభిన్నముగ వుంది. కనుక ప్రజలకు జిల్లాఉద్యోగులకుచాల కష్టముగవుంది. ఇందువలన ప్రభుత్వానికి ఖర్చు కూడ ఎక్కువ అవుతోంది. కనుక పరిపాలనాధికారము రివిన్యూ విభాగములకు అనుగుణముగ సర్దుబాటు చేయాలి. పాలకొండ తాలూకాను, రాజాం పాలకొండ తాలూకాలుగను, అల్లాగే బీమునిపల్లి తాలూకాను రెండుగ విభజించాలి. శ్రీకాకుళముజిల్లాకు ప్రత్యేకముగ జిల్లా మాజిస్ట్రేటును, జిల్లా జడ్జిని నియమించాలని కోరారు.

శ్రీ యం. వి. సుబ్బారెడ్డిగారు కోయిలకుంట్ల (సోషలిస్టు) పత్తికొండలో ఘోరమంచాలాదారుణంగావుంది. ప్రజలు జిల్లా కలెక్టరు వద్దకువెళ్లి మొరపెట్టుకొన్నప్పుడు ఆయన నిర్లక్ష్యభావం జూపారు. ఈ విషయమై మేము ముఖ్యమంత్రివద్దకూడా చెప్పాము. రివిన్యూ బోర్డుసభ్యుడువచ్చారు. మేము ఆయనను విచారణజరపటానికి రమ్మని కోరలేదు.

కాంగ్రెసు హైకమాండు వినుకొండ ప్రకాశంగారు ప్రభుత్వంమీద చేసిన ఆరోపణలను విచారించటానికి శ్రీ శంకరరావు దేవుగారిని పంపిన విధమున ప్రభుత్వం రివిన్యూబోర్డు సభ్యుని బూటక విచారణ సాగించటానికి పంపడం మేము ఆక్షేపించి వారికేమీ తెలుపలేదు. జిల్లా పరిస్థితులను ప్రభుత్వం సక్రమంగా తెలుసుకొని అక్రమాలుంటే సరిదిద్దడం వారి ధర్మమని వేరుగా చెప్పనవసరంలేదన్నారు.

శ్రీ బల్లా సుబ్బరాయుడు గారు- (తాడిపత్రి, ప్రజా) జిల్లా అధికారులు ప్రజల కష్టాలు బాగా అరయక నిరంకుశంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏ శాఖకు సంబంధించిన విషయమైగాని ఎవరైనా జిల్లా కలెక్టరుకు స్థానిక అధికారులకు విజ్ఞప్తులు అందజేస్తే వాటికి గూర్చి అసలు బదులురావటానికి కొన్ని నెలలు పట్టుచున్నది. జిల్లాలో అన్ని శాఖలవారి పనులు సమన్వయింపచేసి ప్రజావసరాలను తీర్చటానికి, జిల్లా కలెక్టరుకు ప్రభుత్వంవారు కొంత అధికారం యివ్వాలి.

శ్రీ కె. ఆర్. విశ్వనాథన్ గారు కోత తీర్మానం బలపరుస్తూ వెనుకబడిన జాతులకు ఉద్యోగాలలో ప్రత్యేకించిన దామాషా ప్రకారం ప్రామోషను యివ్వబడలేదని విమర్శించారు.

శ్రీ కళ్యాణసుందరం గారు (కమ్యూ) జిల్లా పరిపాలనా వ్యవహారాలు అధికారులు క్రింది ఉద్యోగులు తమ విధమున నిర్వహించుటలో అవకతవకలవారుగా చేయడం అవసరమని అన్నారు. ప్రతి జిల్లాలో అధికారులు సిబ్బందిమధ్య పరస్పర సంబంధాలను నిర్వచించి సమస్యలను పరిష్కరించుటకు "స్టాఫ్ కౌన్సిలు" ప్రతి జిల్లాలో స్థాపించాలని విన్నవించారు.

శ్రీ టి. నాగిరెడ్డిగారు (కమ్యూ) ప్రభుత్వంవారి సక్రమమైన పరిపాలనకు జిల్లా పరిపాలన ప్రాతిపదిక అవుతుంది. జిల్లా వ్యవహారాలు అవకతవకలుగా నుండకుండా చూడాలి. కర్నూలుజిల్లా కలెక్టరు ప్రజాప్రతినిధులైన అసెంబ్లీ సభ్యులయెడ అగౌరవముగా వ్యవహరిస్తున్నట్లు అన్ని పక్షాలవారి అభిప్రాయంగా నున్నది. ఈ విషయమునుగూర్చి ప్రభుత్వం విచారణ చేయడం ధర్మం. ప్రజాప్రతినిధులు, ప్రజాసామాన్యము ప్రభుత్వానికి పంపిన విజ్ఞప్తులకు దరఖాస్తులకు ప్రభుత్వం సరియైన సమాధానాలు పంపకుండుట న్యాయంకాదని యీ విషయాలను ప్రభుత్వం గమనించాలని కోరారు.

మంత్రి సమాధానం

మంత్రి శ్రీ యం. మాణిక్యవేలు నాయకరుగారు విమర్శలకు సమాధానమిస్తూ పరిపాలనలో గాని రాజకీయాలలోగాని ఎవ్వరంతు అంటే తన కిష్టం లేదన్నారు. జిల్లా పరిపాలనా ఖర్చు తెలబరుపుగా నున్నట్లు విమర్శకు ఆధారం లేదని ప్రభుత్వం నీలనిమైనా తొందరగా జరపాలని తలచి డబ్బును శీఘ్రంగా వ్యయపరుప దలచిన దానిని ఆక్షేపిస్తున్నారు. ఇంకోవైపు సబ్బు ఖర్చు చేయలేదని కూడా నుకిలోంచరు ఆక్షేపిస్తారు. ప్రభుత్వాన్ని ప్రతిదానికి ఆక్షేపిస్తే పరిపాలన యేవిధంగా సాగింపగలము. రిమిషను వందసూపాయలు మించి కిస్తు చెల్లించే వారికి వర్తింపదని కాదు. వారు తమకు ఫలసాయం లేదని చెప్పి దరఖాస్తు పెట్టుకుంటే మంజూరు చేస్తాము: అయితే వందకు తక్కువ కిస్తు చెల్లించే వారందరికీ యీరిమిషను నుగప్పుకున దిస్తుందనిమాత్రం నత్తిప్రలో ఉంది. శ్రీకాకుళం జిల్లాలో కొన్ని తాలూకాలు విభజించాలని చెప్పారు. ఆ విషయం ఆలోచిస్తాము. అసెంబ్లీ సభ్యులు జిల్లా అధికారుల పరిపాలనా వ్యవహారాలలో అనవసర జోక్యంచేసుకోరాదని ముఖ్యమంత్రి కోరియుండటం సబబు అయిన విషయమే అనవలసియున్నది. జిల్లా అధికారులకు ప్రజల కష్టాలను గూర్చి అసెంబ్లీ సభ్యులు తెలియపరచడంలో ఎట్టి అంతులేదు. అయితే వ్యక్తిగత కేసులవిషయంలో శాసనసభ్యులు సిఫార్సు చేయడం భావ్యం కాజాలదు గనుక అలా చేయరాదని యే ముఖ్యమంత్రి యీ నియమం సూచించారు.

ఆపైన కోతతీర్మానం ఉపసంహరింపబడినమీదట సభవారు ఆపద్దును ఆమోదించారు.

కార్మికపద్దు

తరువాత కార్మికమంత్రి డా॥ యు. కృష్ణారావుగారు "పేబరు ఫ్యాక్టరీల" పద్దుక్రింద రు 1,12,600 లను మించని మొత్తమును మంజూరు చేయగోరారు.

ఇందులో చాల చిల్లరముల్లర ఖర్చులు చేరాయని సభ్యులు ఎందుకు దీనిని చర్చకు ఎంచారో తెలియకుండా వుంది. శ్రీ యం. వీరభద్రం పద్దుపై మాట్లాడుతూ ప్రభుత్వం కమిటి శిఫార్సులకు విలువ ఇవ్వకుండా ఇష్టంవచ్చినట్లు కార్మికులకు కనీస మజూరీలను నిర్ణయించిందనీ ట్రిబ్యునల్ తీర్పులు అమలుజరిగేటట్లు చూడాలని కోరారు.

శ్రీ ఆర్. కుప్పుస్వామి (మధుకరై కాంగ్రెసు) డిమాండును సమర్థిస్తూ మాట్లాడారు.

శ్రీ కల్యాణసుందరం (తిరుచిరాపల్లి ఉత్తరం కమ్యూనిస్టు) కార్మికులు వర్రివాళ్లు గాదనీ వారు విహార్థి ప్రచారానికి లోబడపోరని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి-స్వతంత్ర) మోటారు కార్మికులుగురించి సంకరాలూన్యు తీర్పును అమలు జరపాలని కోరారు.

కార్మికమంత్రి చర్చకు సమాధానం ఇస్తూ కనీస మజూరీల చట్టమును కొన్ని ఆచరణలో పమువల్ల అమలు జరుపలేకుండా వున్నారని అన్నారు. ట్రిబ్యునల్ తీర్పు అమలు జరిగేటట్లు చూస్తాం. ప్రభుత్వం యేమిచేసినా కార్మికుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని వ్యవహరిస్తున్నది. విద్యుచ్ఛక్తి తగ్గింపువలన యేర్పడిన పరిస్థితులు గురించి చర్చించుటకు త్వరలోనే యజమానులు, కార్మికుల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేయనున్నామని చెప్పారు.

మంత్రిగారు మాట్లాడుతుండగా 1 గంటఅయి నిర్ణయించిన కాలం పూర్తి అయినందున స్పీకరు ఓటుకు పెట్టగా సభవారు మిగిలిన పద్దులను చర్చలేకుండా నే ఆమోదించారు.

అంతటితో స్పీకరు సభను శనివారం ఉదయం 8½ గంటలకు వాయిదా వేశారు.

మైసూరులోని తెలుగు ప్రాంతాల మాటేమిటి?

నెహ్రూ ప్రకటనపై రఘురామయ్యగారి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26 : ప్రధాని ఆంధ్రరాష్ట్రంపై చేసిన ప్రకటన చాలా అశాభంగంగా ఉందని పార్లమెంటుసభ్యుడు శ్రీ కొత్త రఘురామయ్య తెల్పుతున్నారు. వేలికగా విభజింప వీలయిన హైకోర్టును, ఆంధ్రులు ఒక్కటిగా నైనా ఉంచకూడని మద్రాసులో ఉంచాలనటం మొదటి అభ్యంతర విషయమని వీరి అభిప్రాయం. పైగా ఆంధ్రరాష్ట్రానికి రాబోయే ఆర్థిక సమస్యలను సూచన మాత్రంగా నైనా వివరించకపోవటం, ఈ సందర్భంలో వాంఛూ సిఫారసులపట్ల ప్రభుత్వాభిప్రాయాన్ని ప్రధాని తెల్పకపోవటం బాగుండలేదని శ్రీ రఘురామయ్య తెల్పారు.

వాంఛూ నివేదికకు వ్యతిరేకంగా బళ్లారిలోని కర్ణాటక తాలూకాలను మైసూరులో కలపాలని ఆదుర్దా చూపిన ప్రభుత్వం, మైసూరులో ఉన్న తెలుగువారి పట్లకూడా అట్టి ఆదుర్దాను కూడా చూపితే బాగుండేదని, ఈ తత్వం ఆంధ్రులపట్ల ప్రధానికి గల అశ్రద్ధనే కనపరుస్తుందని శ్రీ రఘురామయ్య భావిస్తున్నారు. (స్వ. వి.)

కన్నడ శాసనసభ్యుల తీర్మానం

మదరాసు, మార్చి 26 : మదరాసు శాసనసభలో కన్నడసభ్యులు యీనాడొక సభచేసి, బళ్లారిజిల్లాలోని కొన్ని తాలూకాలను ఏవిధంగా మైసూరులో చేరుస్తున్నారో ఆవిధంగానే బళ్లారి తాలూకానుకూడా మైసూరులో చేర్చవలసిందిగా కోరారు. ఈ సభకు శ్రీ వైకుంఠ బాళిగాగారు అధ్యక్షత వహించినారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును గూర్చి పండిత నెహ్రూగారు నిన్న లోక్‌సభలో గావించిన ప్రకటన ముఖ్యంగా అందులో బళ్లారిజిల్లా భవిష్యత్తును సంబంధించినసమస్యను యీసభ వారు ఆలోచించి చర్చించారు.

"బళ్లారిజిల్లా అనాదిగా కన్నడ ప్రాంతం అయియున్నదనియూ దానిని ఆంధ్రరాష్ట్రంలో చేర్చుటకు తలపెట్టడం ఆశ్చర్యకరంగా నున్నదనియూ, ఆ తాలూకాను ఆంధ్రలో చేర్చక మైసూరులో చేర్చాలని తీర్మానం గావింపబడింది. ఈ తీర్మానం ప్రధాని నెహ్రూ కు అందజేసినారని తెలుస్తున్నది.

భూదాన యజ్ఞాన్ని సర్వశక్తులా బలపర్చాలి

పార్లమెంటులో కాంగ్రెస్. ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యుల సమావేశంలో నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 27 : ప్రధానమంత్రి నెహ్రూ ఈ వేళ యిక్కడ పార్లమెంటులోని కాంగ్రెసు ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ ఇండియా ఎదుర్కోవలసిన సమస్యలన్నిటిలోకి జటిలమైందీ అత్యవసరంగా పరిష్కరించవలసిందీ భూమి సమస్యేననీ, ఈ సమస్యా పరిష్కారానికి ఆచార్య వినోబాభావే సూచించిన మార్గం విలక్షణమైనదే అయినా, ఫలప్రదం అవుతున్నదనడానికి సందేహం లేదనీ అన్నాడు.

ఆచార్యవినోబాభావేగారు ప్రారంభించిన భూదానయజ్ఞం భూమిసమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి అనువైన వాతావరణాన్ని దేశంలో కల్పిస్తున్నది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యా పరిష్కారబాధ్యతను వినోబాభావే మీదకి తోసి తాము నిష్క్రియాపరులుగా వుండటం భావ్యం కాదు. ఆయన కి ప్రయత్నంలో సర్వశక్తులా తోడ్పడం కూడ అందరికీ విధి. మహాత్మగాంధీ అన్ని సమస్యలకు చిత్రవిచిత్రాలైన పరిష్కారమార్గాలు సూచించేవారు. కొందరికి ఆయన సూచించిన పద్ధతులమీద ఏమీ విశ్వాసం కలిగేదికాదు. కాని చివరికి చూస్తే ఆయన సూచించిన ఆ పద్ధతులు సరిగా ఆయన ఊహించినట్టే ఫలితాలనే యిచ్చేవి.

కేవలం అధునాతన ఆర్థిక శాస్త్రం యొక్క శాసనాలకుగాని మరే యితర శాసనాలకుగాని కట్టుబడి వుంటుందనుకోవటం భ్రమ. అట్టి సమస్యలకు గాంధీజీ సూచించిన అసాధారణమైన పరిష్కారమార్గాలు ఫలించాయనడమే యిందుకు నిదర్శనం. వినోబా భావే ప్రారంభించిన భూదాన యజ్ఞంకూడా ఇట్టి అసాధారణ పరిష్కారమార్గాలలోకే చేరుతుంది."

1954 మార్చిలోపల 25 లక్షల ఎకరాలను సేకరించాలనే లక్ష్యాన్ని సాధించటంలో వినోబా భావేగారికి సర్వశక్తులా తోడ్పడగలమని సోమియున్నా సభ్యులొక తీర్మానం చేశారు.

భూదానోద్యమ ఆశయాలను సాధించే నిమిత్తం డా॥ రాధాకృష్ణ నాయకత్వాన ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. ఆ కమిటీలో నెహ్రూ సుచేత కృపలానీ, పురుషోత్తమదాస్ టాండన్, శ్రీమన్నారాయణ్ అగర్వాల్ రాజమాత ప్రభృతులు సభ్యులు. సమావేశ ప్రారంభంలోనే పార్లమెంటు సభ్యులు కొందరు, కొంత భూమిని ధనాన్ని ఈ ఉద్యమానికి దానంచేశారు.

డా॥ రాధాకృష్ణ గారు ప్రసంగిస్తూ, అటు పశుబలంతో గాని యిటు శాసన బలంతో గాని నిమిత్తం లేకుండా కేవలం ప్రేమ బలంతోనే వినోబా భావేగారు తన ఈ మహదాశయాన్ని సాధించడానికి పూనుకున్నారనీ, ఆయన ప్రారంభించిన విప్లవం యితర విప్లవాలవలె నిర్బంధ పద్ధతిలో కాక ప్రజానుమతితో నడుస్తున్నదనీ ప్రశంసించారు.

సుచేత కృపలానీ, కాకా కాలేల్కర్, అగర్వాల్ టాండన్ ప్రభృతులు ఆచార్య వినోబా భావేగారిని ప్రస్తుతించి ఆయన ఈ ఉద్యమం వల్ల భూమి సమస్య ఇండియాలో శాంతియుతంగా పరిష్కారం కాగలదనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

వెంకట్రామన్ కేసు విచారణ

(1 వ పేజీ తరువాయి)

పొందిన దుర్మార్గుడని పొల్చడిసారు. వెంకట్రామన్‌ద్వారా లైసెన్సులు పొందిన అయా సంస్థలకు న్యాయతః ఆ లైసెన్సులుపొందే యోగ్యతలేదు.

బొంబయిలోని ఒక ట్రేడింగ్ అండ్ టింబర్ కంపెనీకి 151 లక్షల రూ॥లు విలువచేసే 18 దిగుమతి ఎగుమతి లైసెన్సులూ, ఆ నగరంలోనే గల మరాన్ సామల్స్ ఫరమునకు 198 వేల రూ॥ల విలువచేసేవి 17 లైసెన్సులు, ఒక వ్యవసాయ కంపెనీ 8,46 వేల రూ॥ల విలువగల 8 లైసెన్సులు, మరో ఫరమునకు 22,50 వేల రూ॥ల విలువచేసే 8 లైసెన్సులు వెంకట్రామన్ ఇచ్చారు. వీటికేగాను ఈ సంస్థల నుంచి 40 లేక 50 వేల రూ॥ల వరకూ బహుమతులు పుచ్చుకొన్నారు. ఇవి కాక, మద్రాసులో ఒక సిమెంటు ఫాక్టరీ స్థాపించటంలోనూ, సిమెంటు ధరలు పెరిగేటట్లు చేయుటంలోనూ సహాయం చేసినందుకు బదులుగా ఆ సంస్థనుంచి 230 వేల రూ॥లకు అన్ సెక్యూర్డ్ డ్రాఫ్టు తీసుకొన్నారు. ఈయన బహుమతిగా స్వీకరించిన వాటిలో ఖరీదైన బట్టలు, విస్కీ, బ్రాందీబుడ్లూ, పార్కరు పెన్నులూ, రిస్టువాచీలు, పాత్రసామగ్రి, పంట్లు బుట్టలు మొదలైనవెన్నో వున్నాయి.

హరికథా కాలక్షేపం

బ్రహ్మశ్రీ వై. వెంకటసుబ్బయ్య భాగవతులగారు రేపు 28 వ తేదీ సా. 5 నుండి 7 గం. వరకు యస్. కేవిడి గర్ల్సు కొత్వాలు బజారులో శ్రీరామ పాదుకా పట్టాభిషేకం కాలక్షేపమును తెలుగులో జరిపెదరు.

మహావీర జన్మదినోత్సవం

మహావీర ప్రభుజన్మదినోత్సవం రేపు 28 వ తేదీని మీనంబాక్కం ఉత్తర దిశలోనుంచే శ్రీ అగూర్చంద్ మన్‌మల్ కాలేజి స్థలంలో జరుపబడుతుంది. మేయరు శ్రీ టి. చెంగల్వరాయన్‌గారు అధ్యక్షత వహిస్తారు.

లెజిస్లేటివు కౌన్సిల్ ఉపఎన్నికలు

మదరాసు, మార్చి 27 : లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు మదరాసు అసెంబ్లీ సభ్యులు ఎన్నుకొనే 24 సరి ఎన్నికలో ఓట్లు లెక్కింపు ఏప్రియల్ 1 తేదీన ఉదయం 8-30 నుండి 1-30 వరకు జరుగుతుంది.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 27:

బంగారు-వెండి వేటినుభ్యావ్యాంగ ! గంటకు సవరను 1-కి ఎవ్వరుబొమ్మ

సెట్టుబాబ్బులో సవా	రు. 56-12-0
పెట్లాబంగారు తులం	రు. 86-8-0
మూస బంగారు	రు. 85-8-0
సీమవెండి తులం100 కి రెడి	159-8-0

వేరుశనగ:

(531 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు పెకిన్- సెట్టుబాబ్బులో సవా)

కొత్త వరకు	రు.	193-194
వేరుశనగనూనె ఎక్సు పెల్లర్ విలో 3% (500పా.)	రెడి చిల్లరధర రు.	402-405
టెంకాయనూనె (87½ పౌనులు కల)		
అంబుమార్కు	రు.	88-8-9
ఎం.ఎన్. బ్రాండ్	డబ్బా	88-8-9
ఎన్. బ్రాండ్	,, రు.	88-4-9
సిలం లోటస్ స్వాన్ బ్రాండ్ 87½పా.	రు.	25-0-9

ఆముదం

500 పౌనులు గల శాణిక ఒకటికి
తిరుపత్తూరు రు. 340-0-0

పంచదార

పారీ	
ఈయ్యార్తు	
హాస్పేట్	రు. 86-8-9-87-4-9
సీతానగరం	
పెద్దాపురం	

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్య గారి వెంకటేశం.)

హైదరాబాద్, మార్చి 27:

బంగారం తు. 1-కి	100-0-0
వెండి 100 తు.	185-0-0
పసుపుపల్లా	65-82-0-0
పెసలు	65-71
కందులు	45-0-0, 58-0-0
మినుములు	67-70
లంకలు	56-5-0-57-0-0
ఉలవలు	81-8-0-82-0-0
కందిపప్పు పెద్దది	67-68-0-0
కందిపప్పు చిన్నది	57-59
పెసరపప్పు	94-0-0-95
వేరుశనగపప్పు	105-107
మినప పప్పు	101-101-8-0
ఆముదాలు	65-12-0
చింతపండు	65-0-0-75-8-0
మిర్చి	180-0-0-180-0-0
కుసుమలు	50-50-4-0
ధనియాలు	10-0-0-18-0-0
ఆవాలు	12-12-0-18
ఉల్లిగడ్డలు	11-15-0
నువ్వులు	95-108

కొత్త గానుగచెర్ల దొమ్మీ కేసులో ఇద్దరికి ఉరిశిక్షలు; 15 గురికి ద్వీపాంతరం

కర్నూలు సెషన్స్ జడ్జీ తీర్పు

రెండునిండు ప్రాణాలు బలిగొన్న బందిపోటు

25 వేల రూపాయల ఆస్తి మటుమాయం

ఖజానాగల్లా పెట్టె కాజేసిన గారడీ దొంగలు

విషం తిని ఇద్దరు ప్రేమికుల ఆత్మహత్య

నడుస్తున్న రైలులో విషాదాంతం

హత్యపై హత్య

మధ్యప్రదేశంలో ఒక కుటుంబం అంతా కిరాతకం

జగ్గయ్యపేటలో దొంగతనం

సుకుమార్ సేన్ జీతభత్యాలు

విజయవాడలో ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ స్వంత భవనం

గౌ॥ వి. వి. గిరి ప్రారంభోత్సవం

విజయవాడ, మార్చి 25: భారతదేశంలోని 36 కోట్ల ప్రజలకూ జాతీయ ఆరోగ్య భీమా పద్ధతిలో సౌకర్యాలు కలుగజేయాలని, అది త్వరలోనే సాధ్యమవుతుందని భావిస్తున్నానని భారత కార్మికశాఖా మంత్రి వి. వి. గిరిగారు నిన్న సాయంత్రం ...

రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు

అసెంబ్లీలో వివరాలు: ముఖ్యమంత్రి ప్రకటన

మదరాసు, మార్చి 26: "మదరాసు ప్రభుత్వం క్రింద అడిషనల్ శాయంటు, ఎక్స్ అఫిషియో కార్యదర్శులు, రాష్ట్ర శాసనసభ కార్యదర్శి, శాయంటు కార్యదర్శితో కలుపుకొని సెక్రటేరియట్ 21 మంది డిపార్టుమెంటు అధికార్లు వున్నారు ..."

సాగుబడిలోవున్న బంజరు భూములు

అసెంబ్లీలో ప్రశ్నపై రివెన్యూమంత్రి వివరణ

ఢిల్లీ - కరాచీ ప్యాస్‌పోర్టు ఒప్పందం

త్వరలోనే ఉభయ ప్రభుత్వాల దృవీకరణ

గ్రామాభ్యుదయ కార్యాలకు రూ 85 లక్షల వ్యయం

ఈ ఏడాది అంతానికి బియ్యం విషయంలో స్వయం సమృద్ధి

ఆహారమంత్రి కిద్వాయ్ ఆశాభావం

మధ్యతరగతి ప్రజల అధ్వాన్న స్థితి

అంగోకర అవసరమని ప్రజాసోషలిస్టుల ఆదేశం

దక్షిణాఫ్రికా పై సమితికి భారత ప్రతినిధి ఫిర్యాదు

కొత్తపథకం అమలువల్ల భారతీయులస్థితి మరీ అధ్వాన్న మౌతుందని హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి, మార్చి 25: జాతులవారీగా ప్రాంతాల విభజనకు నిర్ణయించిన కొత్తపథకం అమలువల్ల దక్షిణ ఆఫ్రికాలో భారతీయ జనాభాకు కలుగుతున్న కష్టాలను, నిష్ఠురాలను గూర్చి ఇండియా నేటిరోజున సమితికి దక్షిణఆఫ్రికా ప్రభుత్వం ఈ చర్యను అడికేపిస్తూ ఒక ఉత్తరాన్ని అందజేసింది.

లండన్‌లో భారత ప్రదర్శన

తిరుపతి కొండలలో మలేరియా నివారణ

దేవస్థానంచే 8 వేలు మంజూరు

తిరుపతి మున్సిపల్ కౌన్సిలు

తిరుపతి మున్సిపల్ పరిపాలన

పోలీసుల విరుదలు

బందరులో నీటి సరఫరా తగ్గింపు

స్థానికసంఘ నిర్ణయం

బొంబాయిలో శ్రీరామనవమి ఉత్సవాలు

ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన

దక్షిణ రైల్వే

వేలము

మద్రాసు, పార్కుటౌను, లాస్ట్ ప్రాపర్టీ ఆఫీసులో నిల్వ వున్న, దిగువ వివరించిన సామానులు 1953 ఏప్రిల్ 15-వ తేది ఉ॥ 11 గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడునని యిందుమూలముగా ప్రజలకు తెలుపనైనది. ...

వేలము తీర్మానమైన తరువాత సొమ్ము చెల్లించ నిరాకరించుటకు గాని, సామాను డెలివరీ తీసికొన నిరాకరించుటకు గాని, ఇతర కారణములతో సొమ్ము చెల్లించకుండుటకు గాని, వివరములలో లోపములు జరిగినా ఆక్షేపణలతో వీలు లేదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, మార్చి 1953. మద్రాసు-3.

మద్రాసు ప్రభుత్వము

వ్యాపార, పారిశ్రామిక శాఖ.

నూతన పద్ధతిలో గాజులు, పూసలు తయారుచేయు పద్ధతులలో ట్రెయినింగు పొందుటకు గాను, కాళహస్తి, గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ & బీడ్సు ట్రెయినింగు సెంటరులో ప్రవేశించుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

ట్రెయినింగు కాలపరిమితి ఒక సంవత్సరము. గాజులు, పూసలు తయారుచేయు వృత్తిగా గల కుటుంబముల వారికి ప్రత్యేకత యివ్వబడును. దరఖాస్తుదారు వయస్సు 18-25 మధ్య వుండవలెను. ట్రెయినింగు కాలములో ట్యూషన్ ఫీజు చెల్లించ నవసరము లేదు. ట్రెయినింగులో చేరిన విద్యార్థి కొక్కొక్కనికి (25) యిరవై అయిదు రూపాయలు నెలకు ఉపకార వేతనము యివ్వబడును.

దరఖాస్తు ఫారములకు, స్వంత అడ్రసు గల పోస్టు కవరుతో దరఖాస్తు చేసి, సూపరింటెండెంటు, గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ & బీడ్సు ట్రెయినింగు సెంటర్, కాళహస్తి, చిత్తూరు జిల్లా, వారికి వ్రాసి పొందవచ్చును.

దరఖాస్తులు పంపుకొనుటకు ఆఖరు తేది 20-4-1953

యం. టి. రాజు, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు 24-3-53. మద్రాసు.

ఒరిస్సా రెవిన్యూ మంత్రి ఎన్నిక చెల్లదని దావా

ట్రిబ్యునల్ కొట్టివేత

బరంపురం, మార్చి 25: పేరంగ పూరు నియోజకవర్గం నుంచి ఒరిస్సా శాసనసభకు ఎన్నికైన సదాశివత్రిపాఠి (ప్రస్తుతం రెవిన్యూ మంత్రి) గారి ఎన్నిక చెల్లదని, రామచంద్ర చౌదరి గారు దాఖలుచేసిన దావా పిటిషను యివాళ ట్రిబ్యూనల్ యెదుట విచారణకు వచ్చింది. యీ ట్రిబ్యూనలకు, గంజాం జిల్లాజడ్జి ద్వారకానాథదేశ్, ...

ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభలు

తీర్మానాల వివరాలు

తెనాలి, మార్చి 25: రాష్ట్రంలోని సెకండరీ స్కూళ్ళన్నింటిలో హిందీ భాష విధిగా ప్రవేశపెట్టాలనీ ప్రస్తుతం స్కూళ్ళలో పనిచేస్తున్న హిందీ పండితులలో రెండుసంవత్సరాల అనుభవమున్న ప్రమాణిత ప్రచారకులకు, ఇతర భాషలలో పట్టభద్రులకు, ...

ఆస్పత్రిసహాయార్థం

నాటక ప్రదర్శనం

ప్రభుత్వ ద్రవ్యం దుర్వినియోగం

కర్నూలు సెషన్సుజడ్జి తీర్పు

కర్నూలు, మార్చి 26: జిల్లాకోర్టు సుమాస్తా కె. నాగరాజరావు తనకు విధించబడిన శిక్షపై పెట్టుకున్న అప్పీలును సెషన్సుజడ్జి విచారించి శిక్షను ఖాయపరచారు. యితను కోర్టువారు నాతుల కివ్వవలసిన సొమ్ములో సుమారు రు. 400/-లు దుర్వినియోగం చేశాడని యితనిపై నేరం ఆరోపించబడింది. ...

వ్యవసాయ పశు ప్రదర్శనం

పెనుగొండ, మార్చి 25: శ్రీరామ నవమి మహోత్సవ సందర్భంలో యిక్కడ వ్యవసాయ పశుప్రదర్శన జరిగినది. జిల్లాకలెక్టరు శ్రీ జి. వెంకటస్వామి నాయుడు గారు అధ్యక్షత వహించారు. సుమారు 2000 మంది రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ పరికరాలు చిత్రాలు, పండ్లు పశువులు ప్రదర్శించబడినవి.

గొమ్ముపాటిలో పంచాయతి మహాసభ

న్యూయార్క్ కు విషిన్ స్కీ రాక

కాశ్మీర్ సమస్యపై ఆందోళన

విరమించాలని సంస్థాన అసెంబ్లీలో కరణ్ సింగ్ ఉద్బోధ

జమ్మూ, మార్చి 25: "అంతరంగిక బలహీనత వల్ల మనం యితరుల ఒత్తిడికి లొంగిపోయే ప్రమాదం వున్నది. కనుక దేశములో జాగ్రత్తగా వుండాలి. సంస్థానమునందలి కొన్ని ప్రాంతాల్లో యిటీవల జరిగిన సరిస్థితులను ఈ దృష్టితో ఆలోచించాలి" అని జమ్మూ, కాశ్మీరు సదర్-ఇ-రియాసత్ యువరాజ్ కరణ్ సింగు నేడు యిక్కడ ఉద్బోధించారు.

"రాష్ట్రం ఏర్పడగానే ఎన్నికలు జరపాలి"

కృష్ణా ప్రజాసోషలిస్టుపార్టీ సూచన

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, మార్చి 25: ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు జయప్రకాశ్ నారాయణ చేసిన ఐక్యరాజ్యతా ప్రణాళికను ఆమోదించని పార్టీతో సైనా పొత్తు కుదురదని, నూతన ఆంధ్రరాష్ట్రంలో సుస్థిరమైన ప్రజాస్వామిక ప్రభుత్వ మేర్పడవలెనన్న వెంటనే జనరలు ఎన్నికలు జరుపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ...

గొల్లపల్లిబోర్డు హైస్కూలు వార్షికోత్సవం

బాలబాలికల ప్రదర్శనలు

గొల్లపల్లి, మార్చి 24: ఈనెల 23వ తేదీ ఆదివారము శ్రీ అన్నె గాముక్ష్మయ్యబోర్డు ఉన్నత పాఠశాల త్రితీయ వార్షికోత్సవము అతి వైభవముగా జరిగినది. గ్రామస్థులు, పరిసర గ్రామాలలోని బాలబాలికల తల్లిదండ్రులు సుమారు 500 మంది వుత్సవములో పాల్గొనిరి. సాయంకాలం 3.30కి ఆటలు ప్రారంభమయినవి. ...

చిత్తూరులో యిళ్లపన్ను

శ్రీకాకుళం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలు

గ్రామసేవకుల గ్రామీణుల నుద్ధరించాలి

పెద్దాపురంలో గవర్నరు శ్రీ ప్రకాశ వుద్బోధ

కాకినాడ, మార్చి 25: "గ్రామీణుల అవసరాలను తెలుసుకుని వాటిని తీర్చడానికి, గ్రామీణుల నుద్ధరించడానికి గ్రామసేవకులు పూనుకోవాలి" అని గవర్నరు శ్రీ ప్రకాశ మొన్న పెద్దాపురం కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంలో శిక్షణ పొందుతున్న గ్రామసేవకుల నుద్బోధించారు. గవర్నరుగారు యింకా యిలా అన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ వారి సమ్మానపత్రం

ఆంధ్రరాష్ట్రంలో హరిజనాభ్యుదయం

ఆదర్శంగా వుండాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం

విజయనగరం, మార్చి 26: "ఇప్పటి వరకు హరిజనాభ్యుదయం శాసనసభల్లోనూ, ఉపన్యాసవేదికల్లోనూ మాత్రమే కనపడుతున్నది. నిజమైన హరిజనాభివృద్ధి యింతవరకు జరుగలేదని అనుకుంటున్నాను. ...

పోతన జయంతి

విజయవాడలో పురమందిర నిర్మాణం

అవరోధాలన్నీ తొలిగినవని చైర్మన్ వివరణ

విజయవాడ, మార్చి 25: "విజయవాడ పట్టణంలో ఎంతో కాలంగా మనం వాంఛిస్తున్న పురమందిరం త్వరలోనే నిర్మించబడనున్నది. ఇందుకు సంబంధించిన అడ్డంకులన్నీ తొలగిపోయినట్లే" అని పురపాలక సంఘాధ్యక్షుడు డాక్టర్ తన్నీటి చలపతిరావు గారు వెల్లడించారు.

వద్దిరాలలో వ్యవసాయ ప్రదర్శనం

ప్రొద్దుటూరు, మార్చి 26: వద్దిరాల గ్రామంలో 17-వ తేదీన వ్యవసాయ, పశుప్రదర్శన జరుపబడినది. గృహశాస్త్రి ఫల్గ్రాం, వస్తువులలో పోటీలు, సంగీత నృత్యపోటీలు జరుపబడినవి. శ్రీ ఆర్. వెంకటరమణగారు బహుమతులు పంచిపెట్టారు. పరిసర గ్రామాలవారుకూడా వద్దిరాల గ్రామస్థులవలె గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అధ్యక్షులు శ్రీ వెంకటరమణగారు వుద్బోధించారు.

ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభలు

ఘంటసాల, మార్చి 26: ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభలు కృష్ణాజిల్లా ఘంటసాలలో ఏప్రిల్ 4, 5 తేదీలలో ...

న్యూఢిల్లీలో జరుగుచున్న రైల్వేల శతవార్షిక ప్రదర్శనమునకు వెళ్లుటకై

విద్యార్థులకు తగ్గింపు రేట్ల టక్కెట్లు

అర్హతగలవారు

1. ప్రభుత్వముచే ఆమోదింపబడిన ఇన్‌స్టిట్యూషన్ యొక్క అధికారి సర్టిఫికెటు పొందియున్నట్టియు, 10 మందికి తక్కువ గాక ఒకే ప్రదేశమునుండి వారకపోకలు చేయు విద్యార్థుల ముఠాలు. (వీరితో ప్రయాణంచేయు నౌకర్లు లెక్కలోకిరారు.)
2. 10 మంది విద్యార్థులు, ఒక ప్రొఫెసరు, లేక టీచరు, ఒక నౌకరుగల ప్రతిపార్టీకి.

తగ్గింపు రేట్లు

1. II తరగతి రేట్లు చెల్లించి I తరగతిలో ప్రయాణం చేయవచ్చును.
2. ఇంటర్ క్లాస్ మెయిల్ రేట్లు చెల్లించి, II తరగతిలో ప్రయాణం చేయవచ్చును.
3. III వ తరగతి మెయిలు రేట్లు చెల్లించి, ఇంటర్ క్లాసులో ప్రయాణం చేయవచ్చును.
4. III వ క్లాసు మెయిలు ఛార్జీలో సగము చెల్లించి III వ తరగతిలో ప్రయాణం చేయవచ్చును.

(5 సం॥ లు పైన 12 సం॥ లు లోపుగా వుండు విద్యార్థులకు పై రేట్లలో సగముఛార్జి చేయబడును)

కన్‌సెషన్ టిక్కెట్లకు దరఖాస్తులు, సమీపమందలి అయా రైల్వేల డివిజనల్ లేక డిస్ట్రిక్టు ఆఫీసులకుగాని, లేక చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుకు గాని పంపవలెను.

(జారీ చేసినది)

పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు, ఎగ్జిబిషన్

విజయవాడవద్ద కృష్ణానది ఆనకట్టకు జరుగుతున్న మరామత్తు కార్యక్రమాలలో ఈ నెల అంతా ప్రతి ఆదివారంనాడూ పనిచేయటానికి స్వేచ్ఛగా, మనస్ఫూర్తిగా, నిష్కామకర్మగా సేవ చేస్తున్న కాంగ్రెసు కార్యకర్తలు. ఈ సేవాదళానికి శ్రీ ... వినాయకత్వం వహించారు.

క్రీడారంగం

ఇన్విటేషన్ హాకీ సెమిఫైనల్ డ్రా

బొంబాయి, మార్చి 26: ఇన్విటేషన్ హాకీ టూర్నమెంటు రెండవ సెమిఫైనల్ పోటీ నేడు డ్రా అయింది. పాకిస్తాన్ ఇండిపెండెంట్సు, వెస్టర్న్ పోలీసు జట్లుకు ఈ పోటీ జరిగింది. మొత్తంమీద ఆటకూడా చాలా విరుత్సాహంగా వుంది.

కాలికట్ టెన్నిస్ ఫైనల్ మద్రాస్ జంట గెలుపు

కాలికట్, మార్చి 26: పి. కె. నాయర్ మెమోరియల్ టెన్నిస్ టూర్నమెంటు పురుషుల డబుల్సు ఫైనల్‌లో నేడు కృష్ణన్, రామనాథన్ 6-3, 6-1, 6-0 తో కపిలపతి, మల్లయ్యలను ఓడించారు. రామనాథన్ ఉత్తమంగా ఆడాడు. పి. కె. మీనాక్షీపతి బహుమతులు పంచిపెట్టారు.

మంజేరీ ఫుట్‌బాల్‌లో బెంగుళూరుజట్టు గెలుపు

అరికోడ్, మార్చి 26: మంజేరీ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫైనల్‌లో బెంగుళూరు బ్లూస్ జట్టు గెలిచింది. ఈ జట్టు ఒక్క గోలుతో తంజావూరు జట్టును ఓడించింది.

ఎర్నాకుళం ఫుట్‌బాల్

ఎర్నాకులం, మార్చి 26: శ్రీరామవర్మ మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఆఖరిక్వార్టర్ ఫైనల్‌లో మధుర స్పోర్టింగ్ క్లబ్ జట్టు 2 గోలులతో కొట్టాయం హెచ్.. ఎం. సి. క్లబ్బు జట్టును ఓడించింది.

విజయవాడ వ్యాయామ క్రీడలు

విజయవాడ, మార్చి 26: స్థానిక ఆంధ్రవ్యాయామ కళాశాలలో జరుగుతున్న వ్యాయామ క్రీడల సందర్భంలో ట్రాక్ ఫీల్డు అథ్లెటిక్స్ క్రీడాపోటీలు ఈ 28, 29 తేదీలలో జరుగుతాయి. హెల్సింకీలో జరిగిన ప్రపంచ ఒలింపిక్‌లలో పాల్గొన్న ఇవాన్ జాకబ్ ప్రత్యేకాహ్వానంమీద వచ్చి వీటిలో పాల్గొనబోతున్నారు. రాష్ట్రంలో అయా పోటీలలో రికార్డులు స్థాపించినవారు కూడా పాల్గొనబోతున్నారు.

స్టాలిన్ మృతికి వేలేరు పంచాయతీ సంతాపం

వేలేరు, మార్చి 24: రష్యా అధినేత మార్షల్ స్టాలిన్ మృతికి సంతాపం ప్రకటిస్తూ వేలేరు పంచాయతీ బోర్డువారు ఈ నెల 21 వ తేదీన తీర్మానం చేశారు.



చీరాలలోని పూటుకూరు రామయ్యశ్రేష్ఠి కళాశాల భవనాలకు శంకుస్థాపన మహోత్సవం. కళాశాల సంఘ కార్యదర్శి డా॥ పోలావు సత్యనారాయణగారు సపత్నీకంగా గణపతిపూజ చేసి, శంకుస్థాపన జరిపారు. చీరాల పేరాల పౌరులంతా ఈ ఉత్సవానికి హాజరైనారు.



రాయపూరులోని భారతి సేవక సమాజ ఆశ్రమానికి ప్రారంభోత్సవం జరిపి, సభలో ఉపన్యసిస్తున్న రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు. గవర్నరు పట్టాభి సీతారామయ్యగారినీ, ముఖ్యమంత్రి శుక్లాగారినీ కూడ ఈ చిత్రంలో చూడవచ్చు.

నైయ్యూరు బంచదార ఫాక్టరీలోని కార్మికుల గృహాలున్న 'లక్ష్మణనగర్'కు భారత కార్మిక మంత్రి శ్రీ వి.వి. గిరి శంకుస్థాపనోత్సవం జరిపినప్పటి ఫోటో.



నుయ్యూరు బంచదార ఫాక్టరీకి చెందిన కేబరుకాలనీ 'లక్ష్మణనగర్' శంకుస్థాపనోత్సవం సందర్భంలో ప్రసంగిస్తున్న కేంద్ర కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరి. వేదికమీద కె. సి. పి. డైరెక్టర్లు బోర్డు అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్, వెలగపూడి రామకృష్ణ ప్రభృతులున్నారు.



గత ఆదివారం జరిగిన ప్రభాత్ ఫిలిమ్సు 'బలవంతంపెళ్లి' ప్రారంభోత్సవంలో కార్మికమంత్రి శ్రీ వి.వి. గిరి, హైదరాబాదు మేయరు శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ చిత్తూరు నాగయ్య ప్రభృతులంతా పాల్గొన్నారు.

రావోలు తాలూకా గుడిమెల్లంక పంచాయతీకి శ్రీమతి పెనుమత్స లక్ష్మీనారాయణమ్మగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు.



శ్రీమతి ఊటుకూరు లక్ష్మీకాంతమ్మగారికి బందరు శ్రీ లక్ష్మీనరసింహా సోమయాజి ... సన్మానం. సభాధ్యక్షులు డాక్. టి. జె. కరరాజాచార్యులుగారు (నేషనల్ కాలేజి ప్రిన్సిపాలు) బంగారు ... చేస్తున్న దృశ్యం.

రేడియో

ఆదివారం, మార్చి 29 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మదరాసు (బి) వలె, 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు వలె, 1-30 మదరాసు (ఎ) వలె. 1-40 హిందీలో వా. 1-50 తెలుగున వా. 4 బొమ్మరిల్లు.

సా॥ 5-30 పి. సుందరమ్మ రాఘవయ్య వీణ, 5-50 సుసర్ల శివరాం (గాత్రం), 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 గీతావళి బి. పట్టాభి రామశర్మ (గాత్రం), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కదంబం: వినోద కార్యక్రమం. నిర్వహణ అమరేంద్ర, 8 సుసర్ల శివరాం (గాత్రం), 8-30 పి. సుందరమ్మ రాఘవయ్య: వీణ, 9 ఆంగ్లమున వా॥, 9-15 గీతావళి బి. పట్టాభి రామశర్మ.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥, 7-30 ఉదయ గానం (రి), 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 గంధర్వకోట్టయి ఎస్. కృష్ణమూర్తి (గాత్రం), 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వా॥, 1-50 ఎస్. ఎ. సుబ్బయ్యభాగవతర్, 2 తమిళమున వా॥, 2-10 గానమాలిక (రి), 2-30 గీతాగుచ్ఛం, 3 టి. వి. రత్నం (గాత్రం) 4 ఓట్టకూత్తర్ కల్యాణ సౌగంధికం (తమిళ యాలమున కార్యక్రమం) 4-15 ... (నాటిక) 4-30 పాశ్చాత్య సంగీతం (రి) 5-30 పాలయూరు కనకసభాపతిఅయ్యర్ 6 ఆంగ్లమున వార్తలు స్థానిక ప్రకటనలు వాతావరణం 6-10 టి. ఎస్. గోమతి (గాత్రం) 7-15 తమిళమున వార్తలు 7-30 గీతమంజరి (రి) 7-45 ... 8-30 మద్రాసు (బి) వలె 9 ఆంగ్లమున వార్తలు 9-15 టి. ఎస్. అయ్యాస్వామి (గాత్రం) 9-45 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ... శ్రీనివాసఅయ్యర్ (రి) 7-30 పిల్లల కార్యక్రమం (తమిళం) 8 మద్రాసు (ఎ) వలె.

మ॥ 1 మద్రాసు (ఎ) వలె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతకాహారం (రి) అనంతలక్ష్మి ... 1-50 తెలుగున వార్తలు 2 నిలయవిద్వాంసుల వేణువు 2-15 ... మద్రాసు (ఎ) వలె ... మణిఅయ్యర్ (రి) 4-30 మద్రాసు (ఎ) వలె 6-15 వీణ వేణువు (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు (ఎ) వలె 7-45 శ్రోతల ... (ఎ) వలె; 8-30 సరూర్ ఎస్. అనంతరామయ్యర్ ...; 9-0 మద్రాసు (ఎ) వలె; 9-15 కంబన్ ఉత్సవం; 9-45 శ్రోతలు కోరిన పాటలు (రి);

హైదరాబాదు

ఉ॥ 7-0 తెలుగున వార్తలు; 7-15 డి. రత్నమాచారి (గాత్రం); 7-45 ... (రి); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 హిందీలో వార్తలు; 8-30 ... 8-40 ... ఖయాల్ ...; 9-0 అబ్దుల్ అజీజ్ ... ఘజల్; 9-15 ...; 9-45 సంగీతశిక్షణ (హిందీ) 10-0 ... (పిల్లల కార్యక్రమం.)

మ॥ 12-30 ... (రి) 12-50 మరాటీలో వా॥ 1-0 శ్రీ ... 1-30 గేయమాల (రి) 1-40 రాగధార (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మరాటీలో వా॥ 6-0 ... సితార్ 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 అబ్దుల్ అజీజ్; ... 6-25 ... ఖయాల్ ...; 6-45 గ్రామసీమ; 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ ... (పోస్టరచన) 7-45 కన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8-15 ... భజన్; 8-30 శాస్త్రీయ సంగీతం; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 అబ్దుల్ అజీజ్, ... ఘజల్; ...30 ... సితార్; 9-40 ... ఖయాల్ ...

వివాహము

మద్రాసు, మార్చి 26: 'లివర్ బ్రదర్సు (ఇండియా) లిమిటెడ్ మద్రాసు ఆఫీసు మేనేజరైన శ్రీ ఆర్. రాఘవాచార్యులవారి కుమార్తె సౌభాగ్యవతి పద్మకుమ, స్థానిక ఎ. ఎస్. ఆర్. అయ్యంగార్, అండ్ కంపెనీ యజమానులైన శ్రీ ఆర్. విజయం అయ్యంగారి కుమారుడైన చిరంజీవి ... రామకృష్ణ, ... రాయనగర్ ... వీధిలోని శ్రీ ... వారి స్వగృహమందు నిన్న ఉదయం వివాహము జరిగినది. ముహూర్త సమయానికి, సాయంకాలం జరిగిన ఆహ్వాన సందర్భంలోను పురప్రముఖులు, వ్యాపార ప్రముఖులు పెక్కుమంది విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. సాయంకాలం శ్రీమతి ఎస్. ఎస్. సుబ్బులక్ష్మి పాటకచేరి ఏర్పాటు చేయబడింది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.